

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు, ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే అసంఘటిత కార్మికులకు న్యాయం



వివరాలు 7లో

వజ్రేష్ యాదవ్‌కే ముదిరాజ్‌ల మద్దతు



వివరాలు 7లో

పార్టీలు.. మ్యానిఫెస్టోలు..!

- సంక్షేమ మంత్రాన్ని జపిస్తున్న ప్రధాన పార్టీలు
- 'కేసీఆర్ భరోసా'తో బీఆర్ఎస్..'అభయహస్తం'తో కాంగ్రెస్..
- 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ గ్యారెంటీ'తో బీజేపీ ముందుకు..



నవతెలంగాణ-సిటీబ్యూరో

మూడు ప్రధాన పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలు ప్రజల ముందుకు వచ్చాయి.ఈ ఎన్నికల్లో గెలిపిస్తే ఆ హామీలను అమలు చేస్తామని చెబుతున్నాయి. నెల క్రితమే బీఆర్ ఎస్ 'కేసీ ఆర్ భరోసా'అంటూప్రకటిం చగా.. గత శుక్రవారం కాంగ్రెస్ 'అభయ హస్తం' పేరిట, గత శనివారం బీజేపీ 'సకల జనుల సౌభాగ్య గ్యారంటీ' పేరిట మ్యానిఫెస్టోలను విడుదల చేశాయి. ఇప్పటి వరకు ఒక విధంగా సాగిన ప్రచారం ఈ మిగిలిన రోజుల్లో హామీలను వివరిస్తూ జోరుగా సాగే అవకాశం ఉంది.



హామీ పత్రాలు ఇలా..

పార్టీ అభ్యర్థులను ముందుగా ఖరారు చేయడంతోపాటు బీఆర్ఎస్ నెల క్రితమే ముఖ్య మంత్రి కేసీఆర్ చేతుల మీదుగా హైదరాబాద్ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో కేసీ ఆర్ భరోసా' పేరిట వాటి ని ప్రజ ల్లోకి తీసుకె ళ్లారు. సామాజిక పింఛ న్లను విడతల వారీగా రూ.5 వే లకు పెంచడం, కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ బీమా, దళితబంధు కొసాగి ంచడం, రైతుబంధు రూ.10 వేల నుంచి విడుతల వారీగా రూ.16 వేల వరకు పెంచడం వంటి పథకా లను ఇందులో ప్రకటించారు. ఇక కాంగ్రెస్ మ్యాని ఫెస్టోను గత శుక్రవారం హైదరాబాద్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆరు గ్యారంటీలు, రైతు, యూత్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ డిక్లరేషన్లతోపాటు అదనంగా వివిధ సంక్షేమ పథకాలను ఇందులో ప్రకటించారు. ధరిణికి బదులు భూమాత పో ర్టల్ తీసుకురానున్నట్టు మిగతాది 2లో

అవినీతి మల్లారెడ్డిని ఇంటికి పంపుడు ఖాయం



- బృహత్తర ప్రణాళికలతో బోడుప్పల్ అభివృద్ధి చేస్తాం
- కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం
- మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

8లో...

ప్రజల చూపు.. కాంగ్రెస్ వైపు

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు

వివరాలు 7లో

రూ.58.కోట్ల 48 లక్షలకు పైగా నగదు స్వాధీనం

- జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ.43 కోట్లు తిరిగి అప్పగింత
- జిల్లా వ్యాప్తంగా 482 కేసులు నమోదు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

వివరాలు 6లో

మంత్రి మల్లారెడ్డిపై సుప్రీం కోర్టులో పిటిషన్

- తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారంటూ ఫిర్యాదు
- విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలైంది. ఎన్ని కల అఫిడవిట్‌లో మంత్రి తప్పుడు వివరాలను పొందు పర్చారని రాంపల్లి గ్రామానికి చెందిన అంజి రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు స్వీకరించిన నేపథ్యంలో మల్లారెడ్డికి నోటీసులు వచ్చే అవకాశం ఉంది. ఈ విషయంలో మేడ్చల్ రిటర్నింగ్ అధికారి మల్లారెడ్డి నామినేషన్‌ను తిరస్కరిం చకపోగా.. కనీసం ప్రజాప్రతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 125 (ఏ) ప్రకా రం చర్యలు తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొ న్నారు. ఈ క్రమంలో రిటర్నింగ్ అధికారిపై సెక్షన్ 28 ఏ ప్రకారం చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరినట్టు పేర్కొ న్నారు.అయినా ఈసీ నుంచిఎలాంటి స్పంద న లేకపోవడంతో మొదట తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు దాఖలు చేయ గా, తిరస్కరణకు గురైందని, ఈ క్రమంలో సుప్రీంను ఆశ్రయించగా, అక్కడ పిటిషన్‌ను స్వీకరించినట్టు అంజిరెడ్డి తెలిపారు.



మంత్రికి నోటీసులు..!

తప్పుడు అఫిడవిట్ విషయంలో ఈ నెల 30వ తేదీన ఎన్నికలు జరిగే లోపే కోర్టు మల్లారెడ్డికి నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మల్లారెడ్డి తన చదువు, వయస్సుకు సంబంధించి ఎన్నికల అఫిడవిట్‌లో సరైన సమాచారం ఇవ్వకుండా మిగతాది 2లో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | నవంబర్ 26 2023 | www.navatelangana.com

పదేళ్ళయిన పగటి కలే గుడిసెల్లో మగ్గలా!





ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

పదేళ్లయిన పగటి కలయిక మారిందని గుడిసెల్లోనే వారి జీవితాలు మగ్గుతున్నాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థికి పి.విజయరెడ్డి అన్నారు. శనివారం గడపగడపకు ప్రచారంలో భాగంగా నియోజకవర్గం పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్ దుర్గా భవాని నగర్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమెకూ దుర్గా భవాని నగర్ వాసులు వారి గోడును వెళ్ళబోసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఎన్నికల్లో తమ గుడిసెలను నివాసాలుగా మార్చేది మీరేనని గతంలో పీజేఆర్ అనేకమంది నిరుపేదలకు అండగా నిలబడి ఇంటి పట్టాలు ఇచ్చి నివాసాలు ఏర్పాటు చేసుకోవ డానికి సహకరించారని లంబాడీలు ఆమెతో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం ఆమె డివిజన్ పరిధిలోని గురుబ్రహ్మ నగర్, అంబేద్కర్ నగర్, బీజేఆర్ నగర్, ఫిలింనగర్ స్థానిక ఓటర్లను కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకుని గడిచిన పది సంవత్సరాలు మీ సమస్యలు పరిష్కరించని వారు ఎన్నికలవేళలో వచ్చి ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని ఎలా నమ్ముతారో మీరే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఎల్లవేళ అందుబాటులో ఉండే నాయకుడు కావాలా ఎన్నికల వచ్చి నల్లగొండి మాటలు చెప్పే నాయకుడు కావాలా తెల్చుకోవాల్సింది మీరేనని బీజేపీ, బీఆర్ఎస్‌లకు అవకాశం ఇచ్చి వారి పాలన చూసిన మీరు తనకొకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.

గోషామహల్ నియోజకవర్గంలో
బిఆర్ఎస్ నేతల మధ్య ఘర్షణ

ఒకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గోషామహల్ నియో జకవర్గం బీఆర్ ఎస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘ టన శనివారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్ స్పెక్టర్ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం ఈ సామియా బజార్ కు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు దిలీప్ గణాటే, సు ల్తాన్ బజార్ మాజీ కార్పొ రేటర్ రామ చందర్ రాజుల మధ్య జరిగిన వాగ్వి వాదం తీవ్ర ఘర్షణకు చోటు చేసుకుంది. గన్‌ఫౌం డ్రి డివిజన్‌లోని రాయల్ ప్లాజా వద్ద ఏర్పా టు చేసుకున్న పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్‌షో గోషామహల్ నియోజకవర్గంలో ఉండడంతో జన సమీకం ణలో భాగంగా రామచందర్ రాజు, దిలీప్ గణాటి ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకు ంది. ఈ క్రమంలో దిలీప్ పెనాటి రామచందర్ రాజును దుర్భాషలాడడంతో ఆ యన అనుచరులు భవాని మరికొందరు దిలీప్ గానాటేపై దాడికి పాల్ప డ్డారు. ఈ క్రమంలో దిలీప్ కనాతకు తీవ్రగాయమై రక్తస్రావం అయింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో దిలీప్ గణాటే రక్తం సోపా లపై పడడంతో అక్కడే ఉన్న మిగతా కార్యకర్తలు ఇరువురిని సముదాయించి దిలీప్‌కు ప్రథమ చికిత్సలు చేశారు. ఈ మేరకు బాధి తుడు దిలీప్ గానాటే కుమారుడు సాయి తేజ సుల్తాన్ బజార్ పోలీసులను ఆశ్రయించి మాజీ కార్పొరేటర్ రామచందర్ రాజు, భవానీలపై ఫిర్యాదు చేశారు ఈ మేరకు పోలీసులు వారిపై 306,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును సుల్తాన్ బజార్ ఇన్ స్పెక్టర్ ముత్తు దర్యాప్తు చేస్తున్నారు.

పార్టీలు.. మ్యానిఫెస్టోలు..!

(మొదటిపేజీ తరువాయి)



పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై హామీ ఇచ్చారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ.10 లక్షల వరకు పెంపు, మహిళలకు, ఆడ పిల్లలకు ఆర్థిక సాయం, కులాలు-రిజర్వేషన్లు వంటి అంశాలను ప్రస్తావించారు. ఇక గత శనివారం కేంద్ర హెూంమంత్రి అమితా హైదరాబాద్‌లో బీజేపీ మ్యానిఫెస్టోను ఆవిష్కరించారు. ధరణి స్థానంలో మీ భూమి వ్యవస్థ, కేంద్ర పథకాల అమలుకు ప్రత్యేక మం త్రిత్వశాఖ, మత ప్రతిపాదికన రిజర్వేషన్ల తొలగింపు, బీసీ, ఎస్టీ, ఎస్సీలకు రిజర్వేషన్లు, తెలంగాణ ముఖ్యమంత్రిగా బీసీ, వివిధ చట్టాలను ఏకీకతం చేస్తూ ఉమ్మడి పౌరస్మృతి, ఎస్సీల వర్గీకరణకు సహకారం, బీఆర్ఎస్ అవినీతిపై విచారణ కమిటీ, అర్హులైన పేదలందరికీ ఇండ్లు వంటి హామీలను ప్రకటించారు.

మిగిలింది మూడు రోజులే..

ప్రచారానికి మూడు రోజుల సమయం మాత్రమే మిగిలింది. ఈ నెల 30వ తేదీన పోలింగ్ ఉండగా, దానికి 48 గంటల ముందుగానే ప్రచారం పరిసమాప్తం అవుతుంది. బీఆర్ఎస్ ఇప్పటికే తమ మ్యానిఫెస్టోను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇక కాంగ్రెస్, బీజేపీలు తమ హామీ పత్రాలను. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉంది. ఇప్పటి వరకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుపై ప్రచారంలో ముందుకు తీసుకెళ్లారు. ఇక బీజేపీ పరంగా ప్రధానమంత్రి మోదీ రాష్ట్ర పర్యటనలో భాగంగా మౌలిక సదుపాయాల అభివద్ధిపై హమీలు ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణపై హైదరాబాద్ సభ ద్వారా ఆయా వర్గాల ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. తాజాగా కాంగ్రెస్, బీజేపీల మ్యానిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయా పార్టీలు సిద్ధం అవుతున్నాయి.

మంత్రి మల్లారెడ్డిపై సుప్రీం కోర్టులో పిటిషన్

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల కమిషన్, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేసినట్టు ఫిటిషనర్ తన ఫిటిషన్‌లో పేర్కొన్నారు. వెంటనే మంత్రి మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌లో కనిపించని పోరు..





- నేటికీ పత్తాలేని డివిజన్ కమిటీలు
- ప్రచారంలో స్పష్టంగా కనిపిస్తున్న స్థానిక లోటు
- ముందుకు అడుగేస్తు ప్రచారం చేస్తున్న గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత రావు

నవతెలంగాణ - ధూల్ పేట్ /హైదరాబాద్

గోషామహల్ లో కాంగ్రెస్ పూర్వ వైభవం వస్తుందనే ఆశల్లో ఉన్న నియోజకవర్గ ప్రజల్లో స్థానిక నాయకుల లోటు స్పష్టంగా కనబడుతుంది. ఎన్నికలు దగ్గర పడుతున్నా ప్రచారంలో డివిజన్ కమిటీలు కనిపించడం లేదు. అయినా అడుగులు ముందుకేస్తు అభ్యర్థి సునీత రావు ప్రచారం కొనసాగిస్తున్నది. ఎక్కడికెళ్లినా ఆ నలుగురు మహిళలు, ఆమె వెంట ఉన్నా వారే ప్రచార కార్యకర్తలుగా ఉన్నారు.

అంతా ఒక్కరే..

నియోజకవర్గ ప్రచారంలో ఎక్కడ చూసినా ఆ కొద్ది మందే. దీంతో ప్రజలకు ఉన్న కాంగ్రెస్ అభిమానం కాస్త జారిపోతుంది. ఇప్పటి వరకు ప్రచారంలో లేని డివిజన్ ల నాయకులు, బూత్ కమిటీలు వారి, వారి బూత్ ల కోసం పొట్లాడటం విశేషం. అటు పోటీ చేసే వారు, ఇటు స్థానిక నాయకులు డబ్బులకోసం తప్ప పోరు కోసం లేదనే విమర్శలు వినిపించడం గమనాహరం. మొత్తానికి గోషామమాల్ కాంగ్రెస్ అభ్యర్థి సునీతారావు ప్రచారంలో జోరు లేదనీ స్థానికులు, సొంత పార్టీ నేతలు, కార్యకర్తలు చర్చించఎకుంటున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

డిజిటల్ పేరుతో లక్ష్యసాధన శూన్యం అవుతుంది

- డాక్టర్ సురేష్ కుమార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

డిజిటల్ యుగం పేరుతో యువత,విద్యార్థులు సెల్ ఫోన్‌ను వీడి ఉన్నత లక్ష్యాల వైపు సాగాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ కుమార్ సూచించారు. శుక్రవారం పంజాగుట్ట ఆరోరా కాలేజీలో నిర్వహించిన ఆలాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థి దశ అత్యంత కీలకమని ప్రతి విషయాన్ని లోతుగా అభ్యసించాలని సూచించారు. నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా జీవితంలో అద్భుతంగా రాణించడంతో పాటు ఉన్నత వ్యక్తులుగా గుర్తింపు పొందుతారని జీటాటెక్ ఎండి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సిడిలను కాలేజీ ప్రిన్సిపల్ ప్రదోష్ చంద్ర పట్నాయక్, అధ్యాపకులు సుష్మ అంజలి మహబూబ్ హుస్సేన్ లతో కలిసి ఆవిష్కరించారు. వివిధ కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

నిరుద్యోగుల దెబ్బకు కేసీఆర్ ఓటమి తథ్యం

జేఏసీ, టీపీపీఏ అధ్యక్షుడు పార్వతీ భాస్కర్



నవతెలంగాణ-ఓయూ

ఇటీవలే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి విద్యార్థి నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రకు అనుమతి ఇవ్వక పోవడం హాస్యాస్పదంగా ఉందని ఓయూ జేఏసీ చైర్మెన్, టీపీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు పార్వతీ భాస్కర్ అన్నారు.అయిన ఆధ్వర్యంలో శనివారం ఓయూ ఆర్ట్స్ కళా శాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం అందుతుంది విద్యార్థులు, నిరుద్యోగులు ఎన్నో కేసులు లాఠీ దెబ్బలు తిన్నారన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు నిరుద్యోగులకు ఉరితాళ్ళ తప్ప ఉద్యోగాలు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పూలు, పాలు,అలుగడ్డలు అమ్మి కోటీశ్వరులు మారారు, మరి డిగ్రీ లు,పీజీ, పీహెచ్డీలు చేసిన వారికి ఆత్మహత్యలు మిగిలాయి అని భాస్కర్ అన్నారు. కార్యక్రమంలో వడ్డే శంకర్, శశికాంత్, అనిల్, సాయికుమార్ యాదవ్, మలోతు భవ్ సింగ్, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ ఎస్ ద్వారానే సబ్బండ వర్గాల సంక్షేమం

అందుకే అన్ని వర్గాల మద్దతు పొందగాలిగాం : పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా పలు సంఘాలు, కుల సంఘాలు, స్థానిక సంక్షేమ సంఘాలు ముందుకు వస్తున్నాయి. స్వచ్ఛందంగా ఆయా సంఘాల నేతలు సమావేశాలు నిర్వహిస్తూ తమ ఏకగ్రీవ మద్దతు తీర్మానాలను అందిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం వివిధ సంఘాల ప్రతి నిధులు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌తో సమావేశయ్యారు.తమ బేషరతు మద్దతును ప్రకటించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ఎంఆర్‌పీఎస్ సీనియర్ నేత, మాజీ ఇన్‌ఛార్జి నందారం సీతారాం, సీనియర్ నాయకులు సాయినాథల నేతృత్వంలో సితాఫలమండీ నుంచి పెద్ద సంఖ్యలో ఎంఆర్పీ ఎస్, ఎంఎస్పీ నేతలు శనివారం ర్యాలీగా వచ్చి తమ మద్దతును ప్రకటించారు. నందారం సీతారం ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. కేవలం ఎన్నికల ముందే వచ్చే పార్టీలు, వ్యక్తుల పట్ల అప్రమత్తగా ఉండాలని అన్నా రు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజా సంక్షేమమే తన ఏకైక ఎజెండాగా వ్యవహరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అన్నివర్గాల ప్రజలకు మేలు కలిగించే పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు జరుపుతోందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

టిప్ ఆధ్వర్యంలో డాక్టర్ ముజీబ్‌కి సేవా రత్న పురస్కార్‌తో సన్మానం



నవతెలంగాణ- సిటీబ్యూరో

తెలంగాణ మేధావుల ఫోరమ్ అధ్యక్షులు ఎం. నారాయణ ముది రాజ్ ,కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ అక్తర్ అలీ అధ్వర్యంలో శనివారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా టిప్ ఆధ్వర్యంలో డాక్టర్ ముజీబ్ కి సేవా రత్న పురస్కార్‌తో సన్మానించారు. జస్టిస్ వామనరావు దేశ్ పాండే, జస్టిస్ జి.చం ద్రయ్య , జస్టిస్ పి.ఎస్. నారాయణ , జస్టిస్ ఏ.రాజశేఖర్ రెడ్డి, జస్టిస్ ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు ఫారూక్ అలీ ఖాన్, గ్లోబల్ పీస్ ఫౌండేషన్ అమెరికా ఫౌండర్ జుబేదార్ అలీఖాన్ , లయన్ ప్రేమ్ చంద్ మనోత్ జైన్ సమక్షంలో తెలం గాణ రాష్ట్రంలో సామాజిక సేవలో అత్యుత్తమ పనితీరు ప్రదర్శించిన హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్. సయ్యద్ మజీదుల్లా హుస్సేని (ముజీబ్) ని సేవా రత్న పురస్కార్- 2023తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లా డుతూ ఇంత అమూల్యమైన , అత్యుత్తమైన బిరుదు ఇచ్చినందుకు తనపై సామాజిక సేవ పని భారం మరింత పెరిగిందని, ఇది కేవలం తన తల్లిదండ్రుల ఆశీర్వాదము, కుటుంబ సభ్యులు , ఉద్యోగుల సహకారం తోనే సఫలమైందని, తనకి బిరుదు ఇచ్చిన పెద్దలందరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు.

సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా



మంత్రి తలసాని శ్రీనివాస్





నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బేగంపేట

నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, స్థానిక సమస్యలు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో పరిష్కారమయ్యాయని అందువల్ల తప్పకుండా కారుగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపించాలని అంటూ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి అమీర్‌పేట డివిజన్‌లోని బీజేఆర్‌నగర్-2లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రతి ఇంటి వద్ద మహిళలు మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. తప్పకుండా తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఓటర్లు మంత్రికి హామీ ఇచ్చారు. అదేవిధంగా శ్రీనికేతన్ అపార్టుమెంట్ వాసులు, లీలానగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాలలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అభివృద్ధి పనులు జరిగాయని, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని చెప్పారు. బస్తీ, కాలనీ అనే తేడా లేకుండా నియోజక వర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలను ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేశామని, చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుందని అన్నారు. అభివృద్ధిలో సనత్ నగర్ నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాలనేది తన లక్ష్యం అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. తమకు ఎప్పుడూ అండగా నిలిచి మా సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించే గొప్ప నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అని, అలాంటి నాయకులు గెలిపించుకుంటామని అపార్టుమెంటు వాసులు తమ సంపూర్ణ మద్దతును ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, శ్రీనికేతన్ అపార్టు మెంట్ అధ్యక్షులు నీరజ, చందన్, వేణుగోపాల్, లీలానగర్ ప్రతినిధులు శర్మ, వెంకట రాజాం, అజయ్ అగర్వాల్, సురేందర్ రాజ్ పురోహిత్, ఉత్తమ్ సింగ్, గులాబ్ సింగ్, నాయకులు అశోక్ యాదవ్, నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, సురేందర్ సింగ్, లలితా చౌహాన్, ఆనంజీత్ కౌర్, బాసా లక్ష్మీ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని కోరుతున్న ప్రజలు

మంత్రి తులసాని శ్రీనివాస్ యాదవ్

మళ్ళీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్‌మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో 15 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలు అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు జరగాలని కోరుకుంటున్నారని, అది కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమని గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వీరేందర్ గౌడ్, రాహుల్ యాదవ్, లక్ష్మణ్, దేవేందర్, రవి యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూతురు నర్సింహ, అర్జున్ గౌడ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన అమీర్‌పేట డివిజన్ నాయకులు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బేగంపేట

అమీర్‌పేట డివిజన్‌లోని కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ శేష్ కుమారి ఆధ్వర్యంలో, తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరటం చాలా సంతోషంగా ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని అభినందించారు. మళ్ళీ రాష్ట్రంలో బీఆర్ ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగాలని కోరుకుంటున్నారని, అది కేసీఆర్ నాయకత్వం లోనే సాధ్యమని గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూతురు నర్సింహ, అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు చెప్పే వారిని నమ్మొద్దు : తలసాని శ్రీనివాస్ యాదవ్

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట

ఎన్నికల సమయంలో వచ్చి, తర్వాత మొఖం చాటేసే వారి మాటలను నమ్మొద్దని సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శనివారం బేగంపేటలోని ఓల్డ్‌పాటిగడ్డ, నూర్‌బాగ్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ఎన్నికలు రావడం వలన మీ వద్దకు వస్తున్నారని, ఇన్ని రోజులు ఎక్కడికిపోయారని ప్రశ్నించారు. తాను నిరంతరం మీ మధ్యనే ఉంటూ మీ కష్ట సుఖాలను పంచుకున్నాననే విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత డ్రయినేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరిం చామని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని పలు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ పభుత్వం వచ్చిన తర్వాత 400 రూపాయలకు గ్యాస్ సిలెండర్,రూ15 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం, రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. చేసిన అభివృద్ధిని గుర్తు పెట్టుకొని కారు గుర్తుపై ఓటేయాలని కోరారు. మంత్రి వెంట కార్పొరేటర్ టి. మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ ఉప్పల తరుణి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,జనరల్‌సెక్రెటరీ ఆరీఫ్, నాయకులు నరేందర్, శ్రీహరి, శేఖర్, మోహిన్, అజ్మత్, అఖిల్, జావీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ పాటిగడ్డలో బీజేపీకి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎయిర్ లైన్స్ కాలనీలో: బేగంపేట లోని ఎయిర్ లైన్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. కాలనీలో అనేక సమస్యలను పరిష్కరించామని, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని ఎన్నికల అనంతరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న తనను మరో సారి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న కాలనీ వాసులు ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షుడు నగేష్, జనరల్ సెక్రెటరీ గోపాల్, ఉపాధ్యక్షుడు అరవింద్, రాజేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA


ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

నేడు కరిపె రాజ్‌కుమార్ కవితా సంపుటి-ఆజాదీ

పుస్తకావిష్కరణ సభ

నవతెలంగాణ- హైదరాబాద్

కరిపె రాజ్‌కుమార్ కవితా సంపుటి - ఆజాదీ - ఆవిష్కరణ సభ 26 నవంబర్ 2023 ఆదివారం ఉదయం 10.30 గంటలకు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబ్ హాల్‌లో జరుగుతుంది. కె. ఆనందాచారి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. డా. రూప్‌కుమార్ డబ్బీకార్ అధ్యక్షత వహిస్తారు. డా. కాంచనపల్లి గోవర్ధన్ రాజు , కొమ్మవరపు విల్సన్‌రావు, ఎం. నారాయణశర్మ, ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్ ప్రసంగిస్తారు.



c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్ది కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం రోజున ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ గంధం చంద్రశేఖర్, అలాగే కేపీహెచ్‌బీకి చెందిన కళ్యాణి ఆధ్వర్యంలో 50 మంది బీజేపీ కార్యకర్తలు కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. చేసిన అభివృద్ధిని చూసి, ఆ అభివృద్ధిలో మా వంతు కృషి ఉండాలనే సంకల్పంతో కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందని తెలిపారు.

హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను



- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

బండి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్‌లోని హమాలీ సంఘం నాయకులతో, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం కూలీలు, ఘన స్వాగతం పలికారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా, అభిమాన నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్‌ను వారు అక్కున చేర్చుకుని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు గత పదేండ్లుగా వారి ప్రాంతాల్లో పేరుకు పోయిన సమస్యలను అభ్యర్థి బండి రమేష్‌కు వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన బండి రమేష్, అతి త్వరలో అధికారంలోకి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం, మీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కూకట్‌పల్లి ప్రాంత హమాలీలకు కనీస వసతులకు కూడా నోచుకోకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించాలన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ అధ్యక్షులు నర్సింహా, శంకర్, రాజు, సచిన్, రేష్మ, మేసయ్య, హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: ఇంటింటి ప్రచారంలో భాగంగా ,కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి బండి లకుమాదేవి, మూసాపేట్ డివిజన్ మోతీనగర్‌లోని పలు కాలనీలలో ప్రచారం చేశారు. బండి లకుమాదేవి మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తుల్లో బండి రమేష్ ఒకరన్నారు. బండి రమేష్‌కి ఒక్కసారి ఓటు వేసి గెలిపించండి అతని మంచితనం ఏంటో మీకే తెలుస్తుందిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకి చాలా ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటు వేసి బండి రమేష్‌ని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ : తెలంగాణ కల సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ కే తమ మద్దతు అని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమకారులు అప్పాల శ్రీకాంత్ పటేల్, సభవత్ శ్రీను నాయక్‌లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండి రమేష్ కే తమ మద్దత్తు అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే నిరుద్యోగ యువతకు, తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. జేఎన్టీయూహెచ్ విద్యార్థి నాయకులను గుర్తించలేదని, ఒక్క నామినేటెడ్ పోస్ట్ కూడా ఇవ్వలేదని వారు అన్నారు. ఉద్యమ కారులను మరిచిన బీఆర్ఎస్ పార్టీకీ ఓటు ఎందుకు వేయాలి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వినోద్, వంశీ, మహమ్మద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ : తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ అధినేత తల్లి సోనియామ్మ ఇచ్చిన మ్యానిఫెస్టో ఇది మా హామీ అని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్‌లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం తెలంగాణ ఏర్పడటానికి దారితీసిన అతి ముఖ్యమైన కారణాలలో ఒకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగమైన ఇతర ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధిని అందించాల్సిన అవసరం. ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులను అందించామూ వాటిని ప్రజలు పూర్తిగా విశ్లేషంచి నమ్మి కాంగ్రెస్ కే మా ఓటు బండి రమేష్ యే మా ఎమ్మెల్యే అంటూ ప్రజలు ఉత్సహంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రాజ్ పుట్ లక్షణ్, ప్రకాష్, నర్సింహా, యూత్ నాయకులు, మహిళా తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ రూపురేఖల్ని మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నానని, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె .పి.వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. తమ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో గత తొమ్మిదేండ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభ్యర్థిత్వానికి బలపరుస్తూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు మహేంద్ర గుప్తా, ప్రధాన కార్యదర్శి మైలాపురం కృష్ణయ్య గుప్త, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ శెట్టి, పాండు గుప్తా, బలరాంశెట్టి, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: కుత్బులాపూర్ నియోజకవర్గం, 129 - సూరారం డివిజన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని విశ్వసిస్తూ యువత బీఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందన్నారు. అనంతరం శ్రీరామ్ కాలనీకి చెందిన కె. శివరాం రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50 మంది యువకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు : చెకిత్, తెజేష్, నితిన్, వసంత్, సంతోష్, గణేష్, వినయ్, ప్రేమ్, అజయ్, నితిన్ రెడ్డి, లతోపాటు 50 మంది యువకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 129 సూరారం డివిజన్ పరిధిలో, విశ్వకర్మ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎన్నికలలో ఎమ్మెల్యే కే.పి వివేకానంద కే తమ మద్దతును స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు, విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అలాగే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పదేండ్ల కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధిని చూసామని విశ్వకర్మ కాలనీ వాసులు కె.పి వివేకానంద్‌ని ఏకగ్రీవంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, కార్యదర్శి సదానందం, ఈ నరసింహ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సమ్మిరెడ్డి, హిమగిరి, జిలాని, వీరబాబు, మహిళలు పార్టీ కార్యకర్తలు లత తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

- ఆంథోనీ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-దుండిగల్



భారత రాజ్యాంగం కల్పించినటువంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగించుకొని సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని సెయింట్ ఆంటోనీ పాఠశాల విద్యార్థులు ఓటర్లను కోరారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిం చేందుకు రాజ్యాంగము యొక్క విశిష్టత, భారతదేశ చరిత్ర, ప్రస్తుత అమలు ఉన్న రాజ్యాంగ స్వరూపం, తెలుపుతూ ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఓటర్లను చైతన్యం నింపేందుకు ప్రజాస్వామ్య పటిష్టత తెలుపుతూ విద్యార్థులతో కొంపల్లిలో, సూచిత్రలో పలు కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు విశిష్టతను, ప్రజాస్వామ్య పరిరక్షణ మీద ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, షర్మిల క్రిస్టీ విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ విజయం ఖాయం



- చంద్రారెడ్డి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన ఊట్ల చంద్రారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని అన్నారు. శనివారం బస్తీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మరో మారు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి మహిళ నేతలు శోభ రెడ్డి, పద్మా తదితరులు పాల్గొన్నారు.

రూ.58.కోట్ల 48 లక్షలకు పైగా నగదు స్వాధీనం

- జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ.43 కోట్లు తిరిగి అప్పగింత
- జిల్లా వ్యాప్తంగా 482 కేసులు నమోదు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు జిల్లాలో చేపట్టిన తనిఖీల్లో జప్తు చేసిన (నగదు, ఆభరణాలు, బంగారం మొత్తం విలువ) రూ.58 కోట్ల 48 లక్షల 62 వేల 662 ఉన్నట్టు తెలిపారు. ఆబ్కారీ (ఎక్సైజ్) శాఖ ఆధ్వర్యంలో రూ.2 లక్షల 17 వేల 73 (2,17,073) లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 1,114 కేసులు నమోదు చేసి 487 మందిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

రూ.43 కోట్ల నగదు తిరిగి అప్పగింత

జిల్లా వ్యాప్తంగా 482 కేసులు నమోదు చేయగా జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల ధ్రువపత్రాలను పరిశీలించి అన్ని రకాల ఆధారాలు సరిగ్గా ఉన్న కేసులకు సంబంధించి 396 కేసులకుగాను రూ.43 కోట్లు తిరిగి అప్పగించినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లరాదని, ఒకవేళ తీసుకెళ్తే అందుకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే నగదును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులేకుండా నగదు, మద్యం తరలింపుపై నిరంతరం పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా నిఘా కొనసాగుతుందని, ఈ విషయంలో పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. పట్టుకొన్న నగదును అన్ని రకాల రశీదులు, తగిన సాక్ష్యాలతో తిరిగి తీసుకునేందుకు కలెక్టరేట్‌లో జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఎఫ్-12లోలో సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్ గాలికి బీఆర్ఎస్, బీజేపీలు విలవిల



- కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్‌కు అడుగడుగునా ప్రజల నీరాజనాలు
- కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు వీస్తున్న గాలికి అధికార బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు విలవిలలాడిపోతు న్నాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని ఇందిరా గాంధీ నగర్ నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో పాటు పాదయాత్రగా బయలుదేరి రోడ్ షో ను ప్రారంభించారు. సౌభాగ్య నగర్, ఆదర్శ్ నగర్ మీదగా గుడెన్ మెట్, సుమిత్ర నగర్, గురుమూర్తి నగర్, ఏపిహెచ్‌బి కాలనీ, పట్వారీ ఎంక్లేవ్, గిరినగర్, బాబు జగ్జీవన్ రామ్ నగర్ ,రంగారెడ్డి నగర్, పంచశీల కాలనీ, చెన్నారెడ్డి నగర్, నెహ్రు నగర్, జిషన్ బస్తీ, దావూద్ బస్తీ, ,సంజయ్ గాంధీ నగర్, వెంకట్రామిరెడ్డి నగర్, గాంధీనగర్, నందానగర్ వరకు భారీ ర్యాలీగా కార్యకర్తలు, ప్రజలు మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను (4.)నెంబరు చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.శివకుమార్, సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, కె.ప్రకాష్, ఎండి.నిజాముద్దీన్, తైలం శ్రీనివాస్, సయ్యద్.యూసుఫ్, పాషా, మేకల ఎల్లయ్య, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనంపల్లికి 'కేటీఆర్' ను విమర్శించే స్థాయి లేదు



- మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను విమర్శించే స్థాయి నీకు లేదని, ఆయనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను మైనంపల్లి హన్మంతరావు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నేరేడ్‌మెట్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన, ఎంబీసీ కార్పొరే షన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్‌తో కలిసి మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఓడి పోతుందనే భయంతో మైనంపల్లి హన్మంతరావు మతి భ్రమించి అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడని విమర్శించారు. కేసీఆర్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది తప్ప, తన సొంత ఆస్తులతో కాదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ హన్మంత్ రావుకు చాలా పదవులు, అవకాశాలు ఇచ్చిందని, తన కొడుకుకి టికెట్ ఇవ్వలేదనే కోపంతో ఆయన పార్టీ మారి, బీఆర్ఎస్ నాయకుల పైన ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని తెలిపారు. ఇకనైనా నీ పద్ధతి మార్చు కోక పోతే త్వరలో జరగబోయే ఎన్నికల్లో నీకు, నీ కొడుకుకి ప్రజలు సరైన రీతిలో బుద్ది చెప్తారని మర్రిరాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలోనియోజకవర్గ సీనియర్ నాయకులు, డివిజన్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: బీఆర్ఎస్ మల్కాజిగిరిని యోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం ఆమె, అల్వాల్ రాంనగర్ కాలనీలో గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో మల్కాజిగిరి నియోజక వర్గంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు జరిగాయన్నారు. ఇవి గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి, మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్య ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, లోకేష్, సతీష్, విఎన్ రాజు, రాజేందర్, సంజీవరెడ్డి, నిర్మల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికులకు ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని గీత కార్మికులకు ఐదు లక్షల బీమాతో ధీమా కల్పించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ,స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శనివారం చింతల్ డివిజన్ పరిధి హెచ్ఎంటి కాలనీలో కుత్బుల్లాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కులవృత్తులను నమ్ముకొని ఉన్న వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలబడి ఆదుకున్నారని వారి జీవితాలకు ఒక భరోసా ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని బీసీ వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం జరగాలంటే సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మూడోసారి అధికారంలోకి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో (3.నెంబర్) కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం సలహాదారులు నల్లా లింగం గౌడ్, కూన శ్రీరాములు గౌడ్, మద్దెల జయరాజు గౌడ్, కూన సుధాకర్ గౌడ్, అధ్యక్షులు కూన రాజకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు మద్దెల గణేష్ గౌడ్, నల్ల ప్రసాద్ గౌడ్, బాసుపల్లి వ్యాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి గౌడ్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి గౌడ్ అన్నారు. శనివారం ఓ సమావేశంలో సాయి గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమం చేసిన ఘనత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కె దక్కుతుందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం రూపాయలతో అభివృద్ధి చేసిన మాధవరం కృష్ణారావును హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అజాతశత్రువు అభివృద్ధికి మారుపేరు మంచి మనిషి ఎమ్మెల్యేగా కృష్ణారావును అత్యధిక మెజారిటీతో ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే మహిళలకు చేయూత : మాజీ సర్పంచ్ శ్యామల



నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు చేయూత ఇస్తుందని లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కటికెల శ్యామల అన్నారు. మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలాల్లో శనివారం కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షుల ఆధ్వర్యంలో గడపగడకూ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసి వజ్రేష్ యాదవ్‌ను గెలిపియాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నల్ల శిల్పా, శామీర్‌పేట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నర్మద, ఎంపీటీసీ ఇందిరా, సీనియర్ నాయకురాళ్లు దొంతిరెడ్డి సుమిల, విజయలక్ష్మి, అనురాధ, లక్ష్మీ, సోని పాల్గొన్నారు.

అవినీతి మల్లారెడ్డిని ఇంటికి పంపుడు ఖాయం



- బృహత్తర ప్రణాళికలతో బోడుప్పల్ అభివృద్ధి చేస్తాం
- కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం
- మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

అభివృద్ధి పేరుతో అరాచకాలు చేస్తూ ప్రజల సంపదను దోపిడీ చేస్తున్న అవినీతి మల్లారెడ్డిని ఇంటికి పంపడం ఖాయమని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఐదేండ్లలో ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేని ఎమ్మెల్యేగా మల్లారెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని ఎద్దేవా చేశారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని దోపిడీ చేశారని అన్నారు. రెండేండ్ల క్రితం మంత్రి కేటీఆర్‌తో పాటు అట్టహాసంగా ప్రారంభించిన ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు మల్లారెడ్డి అసమర్థత కారణంగానే కార్యరూపం దాల్చలేదని విమర్శించారు.

బృహత్తర ప్రణాళికలతో బోడుప్పల్ అభివృద్ధి..

బోడుప్పల్ అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం చేశారని కార్పొరేషన్‌లో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. ప్రధాన మార్గాలన్ని పాడై పోయాయని ప్రయాణం చేయాలంటేనే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేక చోట్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయాయి అన్నారు. ఎస్ఎన్డీపీ పేరుతో ముంపు ప్రాంతాల ప్రజలకు న్యాయం చెయ్యలేదని, డ్రయినేజీల నిర్మాణం చేయడంలో విఫలం అయ్యారని వాపోయారు. చీకటి జీవోలు తెచ్చి వక్ఫ్ భూముల పేరిట పది వేల కుటుంబాలను రోడ్డున పడేసిన చరిత్ర మల్లారెడ్డికే దక్కుతుందని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, కార్పొరేటర్ వెంకటేష్ యాదవ్, నాయకులు యాదగిరి, మెడిశెట్టి వెంకట్, శివ యాదవ్, చింతపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే : సుధీర్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని మేడ్చల్ మజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం మేడిపల్లి మాజీ వార్డు సభ్యుడు, గౌడ సంఘం అధ్యక్షుడు చెరుకు మహేష్ గౌడ్ సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల నర్సింహ రెడ్డి, కాటపాక కుమార్,కృష్ణాచారి, బొట్టు మంచు సునీల్, భరత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అసంఘటిత కార్మికులకు న్యాయం



- కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన బోడుప్పల్ ఆటో, పెయింటర్ కార్మికులు

నవతెలంగాణ-బోడుప్పల్

అసంఘటిత కార్మికులకు అన్ని రకాలుగా హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్ కార్పొరేషన్‌కు చెందిన సుమారు వెయ్యి మంది ఆటో కార్మికులు, పెయింటర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. నేడు దేశంలో, రాష్ట్రంలో కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎక్కడ పని చేసినా తమ జీవితాలకు భరోసా లేకుండా పోయిందని వాపోయారు. ఆటో కార్మికులు మాట్లాడుతూ.. జీఎస్టీ పేరుతో తమ శ్రమను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. పర్మిట్‌ల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. చాలీ చాలని ఆదాయంతో బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కార్మికుల కష్టాలు తీరే సమయం వచ్చిందన్నారు. గతంలో కార్మికుల రక్షణ కోసం అనేక చట్టాలు తెచ్చి కార్మికులకు న్యాయం చేసిందన్నారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మికుల కష్టాలు తీర్చేలా కృషి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, బొమ్మకు కళ్యాణ్, దానగళ్ల యాదగిరి, ట్రేడ్ యూనియన్ నాయకులు మల్లేష్,నత్తి మైసయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చూపు.. కాంగ్రెస్ వైపు



- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు

నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, కాంగ్రెస్‌తోనే సుపరిపాలన సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని అలియబాద్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, కంఠం కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో పలువురు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కమిటీ అధ్యక్షుడు యాష్కి శంకర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు పేదల పాలిట వరాలు అన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో రాము, నర్సింగ్ రావు, రాజు, సంతోష్, శంకర్, సందీప్, ప్రసాద్, బ్రహ్మాచారి, మహేష్, మనికాంత్, అభినాష్, హేమంత్, కిషోర్, శ్రీకాంత్, శివ నిఖిల్, గణేష్, పాండు, మణిశంకర్, హర్ష, చరణ్, సంపత్, కార్తీక్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల కమిటీ నాయకులు శామీర్ పేట మాజీ సర్పంచ్ బత్తుల కిశోర్ యాదవ్, ఎంపీటీసీ డప్పు సాయిబాబా, మెడి మల్లేష్, గాదె వెంకటేష్, రాంరెడ్డి, కుమార్, ధర్మారెడ్డి, కృష్ణ, నాయకులు సంజీవ్ రెడ్డి, వీరారెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామజిక న్యాయం

- మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, బీఆర్ఎస్ పాలనలో ప్రజలంతా విసుగుచెందారని, మార్పు కోసం ప్రజలు ముందడుగు వేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం జవహరనగర్ కార్పొరేషన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు జంగిటి రమేష్ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్‌కు పట్టిన శని మల్లారెడ్డి అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులే మల్లారెడ్డిని వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే అని అన్నారు. ఆరు పథకాలతో ప్రజలకు సేవలందిస్తామని, ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చి ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు. కేసీఆర్, మల్లారెడ్డిలను ఇంటికి సాగనంపాలని ప్రజలకు సూచించారు. ధనబలంతో ఎన్నికల కుట్రలు చేసినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ నడుస్తోందని పేర్కొన్నారు. ఓటర్లందరూ ఈ నెల 30వ తేదీన జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుపై ఓటేసి వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రవి, లక్ష్మ ణ్, చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వజ్రేష్ యాదవ్‌కే ముదిరాజ్‌ల మద్దతు



- ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోమ నర్సింగ్‌రావు

నవతెలంగాణ-జవహర్‌నగర్

వచ్చే ఎన్నికల్లో మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్‌కు ముదిరాజుల సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని జవహర్‌నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోమ నర్సింగ్‌రావు అన్నారు. శనివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని భాగ్యనగర్ కాలనీలో నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. మేడ్చల్‌లో మల్లారెడ్డికి చుక్కలు చూపిస్తున్నామని తెలిపారు. ప్రజలంతా స్వచ్ఛందంగా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు. మల్లారెడ్డి పాలనలో సీఎంఆర్ కాలేజీలు, హాస్పిటల్స్ మాత్రమే అభివృద్ధి చేసుకున్నారని, మేడ్చల్ ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదని దుయ్యబట్టారు. అవినీతి మల్లారెడ్డిని ప్రజలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీతో అమలు చేస్తామన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం 1200మందికి పార్టీ కండువాలు కప్పి నక్కప్రభాకర్ గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముదిరాజు సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు.అంతకుముందు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సదానంద్, బాలయ్య ముదిరాజ్, అంజయ్య, అనిల్ముదిరాజ్, బొబ్బిలి మంజుల, కుమార్, సత్యనారాయణ, శివలింగం, బాలకృష్ణ, యాకయ్య, రమేష్, పోచయ్య, కనకరాజు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం ధన బలంతో వస్తున్న మల్లారెడ్డిని ఓడించండి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలమల్లేష్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ధనబలంతో ఓట్లను కొనడానికి వస్తున్న మల్లారెడ్డికి ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ బాలమల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలని కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బాలమల్లేష్ మాట్లాడుతూ మల్లారెడ్డికి అభివృద్ధిపై ధ్యాసే లేదన్నారు. జోకర్ మాటలతో ప్రజలను మభ్య పెడుతూ కాలం గడిపాడే కాని అభివృద్ధి ఏమీ చేయ్యలేదన్నారు. పేదల భూములను అక్రమంగా గుంజుకుని కోట్ల రూపాయలు సంపాదించాడని అన్నారు. మల్లారెడ్డికి ఓటమి భయం పట్టుకుందని పేర్కొన్నారు. ఈఎన్నికల్లో వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో నాయకులు శంకర్, నర్సింహాగౌడ్, యాదగిరి, రాజేశ్వరి, స్వరూప, ఎల్లయ్య కవిత, మల్లిక, జయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ ఫెడరల్ క్యాస్ట్రో 7వ వర్ధంతి సభ



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో ఫెడరల్ క్యాస్ట్రో 7వ వర్ధంతి సభను శనివారం నిర్వహించారు. ముందుగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ , పార్టీ జిల్లా ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాసరావు ఫెడరల్ క్యాస్ట్రో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ మాట్లాడుతూ.. అమెరికా గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి క్యూబాను విముక్తం చేసి 2016 వరకు పాలన సాగించారని చెప్పారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తపరిచి స్వతంత్ర దేశంగా సోషలిస్ట్ దేశంగా మలిచారని చెప్పారు. సీఐటీయూ నాయకులు కేకే ఉన్నీకృష్ణన్ మాట్లాడుతూ.. అమెరికా లాంటి దేశాలు ఆయుధాలు తయారు చేసి ప్రపంచానికి హాని కారకంగా ఉంటే క్యూబా అతి చిన్న దేశం ప్రజారోగ్యాన్ని ప్రపంచానికి అవసరమైనప్పుడు డాక్టర్లను పంపించి సేవ చేసే దేశంగా మలిచారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ఆ దేశం చేసిన కృషి ఎంతో గొప్పగా ఉందన్నారు. ఫెడరల్ క్యాస్ట్రోను చంపాలని అమెరికా సిఐఏ వందల సార్లు కుట్రలు చేసినా వాటిని ఎదుర్కొని సజీవంగా నిలవటమే కాకుండా దేశాన్ని నిలబెట్టారని పేర్కొన్నారు. కార్యక్రమానికి గొడుగు యాదగిరిరావు అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో జి శివరామకృష్ణ, బంగారు నర్సింగరావు, ఎన్ శ్రీనివాస్, గౌసియా, అంజలి తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యవంతమైన దుస్తులకు ప్రాధాన్యత

- రీనా మల్టీ డిజైనర్ స్టోర్‌ను ప్రారంభించిన నమ్రతా శిరోద్కర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి మహిళా ఫ్యాషన్‌గా ఉండటం వారి వ్యక్తిగత విషయమని, తాను సౌకర్యవంతమైన దుస్తులు ధరించడానికే అధిక ప్రాధాన్యత ఇస్తానని ప్రముఖ నటి నమ్రతా శిరోద్కర్ అన్నారు. సందర్భాన్ని బట్టి దుస్తులు ధరించడం తనకు చాలా ఇష్టమన్నారు. జూబ్లీహిల్స్‌లో రీనా మల్టీ-డిజైనర్ స్టోర్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఫ్యాషన్ బ్రాండ్ రీనా వ్యవస్థాపక, మేనేజింగ్ డైరెక్టర్ సునీతారెడ్డి, భాగస్వామి జాన్వీకి ఈ స్టోర్ అద్భు తమైన మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా రీనా వ్యవస్థాపక, మేనేజింగ్ డైరెక్టర్ సునీతారెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని అందించడంలో బలమైన అంకితభావం రీనాను చక్కదనం, విలాసానికి చిహ్నంగా మార్చిందన్నారు. తన మార్గదర్శకత్వంతో, రీనా ఫ్యాషన్ పరిశ్రమలో కొత్త శిఖరాలకు చేరుకుంది. ఫ్యాష న్ ప్రియులు కోరుకునే కేంద్రంగా కొనసాగుతోంది. రీనా డిజైనర్లందరికీ వన్-స్టాప్ రూఫ్‌గా ప్రదర్శించబడింది. డిజైన్ ఔత్సాహికులను వారి సజనాత్మక నైపుణ్యాన్ని ప్రద ర్శించడానికి ఆహ్వానిస్తుంది. వారి కళాఖండాలను ప్రదర్శించడానికి వారికి సరైన వేదిక ను అందించింది. ఒకే ఆలోచన కలిగిన డిజైనర్ల మధ్య కనెక్షన్‌లు, సహకారాలు, స్ఫూర్తి ని పెంపొందిస్తుంది. మల్టీ-డిజైనర్ స్టోర్ క్యూరేటెడ్ కోచర్ క్రియేషన్స్, స్టైలిష్ రెడీ-టు-వేర్ కలెక్షన్‌లు, స్టైల్-కాన్షియస్ వ్యక్తుల కోసం వ్యక్తిగతీకరించిన సంప్రదింపులు, వారి ప్రత్యేకమైన ఫ్యాషన్ అవసరాలు, కోరికలను తీర్చడం. రీనా సునీతారెడ్డి అండ్ పార్ట్నర్ జాన్వీ దృష్టిలో డిజైన్ ఔత్సాహికులు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, ఫ్యాషన్ ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి ఒక స్వర్గధామం సృష్టించారు. నగరంలో మరిన్ని స్టోరులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నామని సునీతారెడ్డి తెలిపారు.

బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు ఇంటింటికీ ప్రచారం

- పలు డివిజన్లలో కార్పొరేటర్లు ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం చర్లపల్లి డివిజన్ చక్రీపురంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శనివారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో బండారి..



ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిశారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఆయన వెంట స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

క్రిస్ట్ గొస్పెల్ బాప్టిస్ట్ చర్చిలో లక్ష్మారెడ్డి ప్రార్థన..



ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో హౌజింగ్ బోర్డ్ కాలనీ డివిజన్‌లోని రాజీవ్ నగర్ కాలనీ క్రిస్ట్ గొస్పెల్ బాప్టిస్ట్ చర్చిలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక ప్రార్థన చేశారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రార్థనలు నిర్వహించిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీణ్, మాజీ కార్పొరేటర్లు గొల్లురి అంజయ్య , పాజ్జురి పావనీ రెడ్డి, గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బండారి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సాయి, నిఖిల్



నాచారం డివిజన్ కాంగ్రెస్ నాయకుడు సాయి సాదినేని, నిఖిల్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ప్రయివేటు ఉపాధ్యాయులతో సమావేశం..



ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శనివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ప్రిన్సిపాల్స్ సత్తిరెడ్డి, రాంచందర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లతో బండారి సమావేశం..



ఉప్పల్ నియోజకవర్గంలోని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లూరి చక్రపాణి ఆధ్వర్యంలో ఐడీఏ నాచారం స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో 300మంది డాక్టర్లతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు బండారికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డాక్టర్లు భిక్షపతి, వెంకన్నగౌడ్, సూర్యప్రకాష్, ఇస్మాయిల్, శ్రీనివాస్‌నాయక్, సువర్ణ, హిమబిందూ, సుభాష్, రామకృష్ణ, సల్మాన్ శ్రీనివాస్ తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగడానికి ప్రోత్సాహం అవసరం

- నీటి వినియోగంపై ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన
- ది క్రీక్ ప్లానేట్ స్కూల్ ఆర్బిట్ క్యాంపస్ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

"ది క్రీక్ ప్లానేట్ స్కూల్ ఆర్బిట్ క్యాంపస్ " ఆవరణలో శనివారం వార్షికోత్సవ వేడుక సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మెన్ బొల్లినేని శీనయ్య, వైస్ చైర్మెన్ టి.పాడురంగాచారి, ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈడుపుగంటి నరేంద్ర ప్రసాద్, విద్యా సంస్థల అకాడమిక్ హెడ్ డాక్టర్ జయశ్రీ నాయర్, డాక్టర్ బి.లక్ష్మీకాంతం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యారాలు విద్యామురళీ, ముఖ్య అతిథిగా



విచ్చేసిన డాక్టర్ బి.లక్ష్మీకాంతం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాక్రమాన్ని ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా సాంకేతిక పరిజ్ఞానం వల్ల అభివృద్ధి చెందుతున్న దశలో లాభాల గురించి చక్కగా విద్యార్థులు నృత్య రూపంలో ప్రదర్శించిన విధానం స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.లక్ష్మీకాంతం విద్యార్థుల గురించి మాట్లాడుతూ భూత, భవిష్యత్, వర్తమాన కాలాల గురించి వ్యక్తిగతంగా భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదగడానికి ఎంతో ప్రోత్సాహాన్ని అందించారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు, ప్రముఖులు సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించిన విధానం వారి మనస్సులో చెరగని ముద్రవేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ధరణిలో ఉద్భవించిన నీరు ఎంతో అవసరం. ఆ నీరు మానవునికి అందకపోతే ఎంత కష్టమో తెలియజేసే నృత్య ప్రదర్శన అందరినీ అలరించింది. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. చక్కని నేపథ్యంతో సాగిన స్ఫూర్తిదాయక అంశాలను విద్యార్థులు చాలా చక్కగా ప్రదర్శించానని, ప్రతి ఒక్కరూ కార్యక్రమం అలరించిందని, విచ్చేసిన తల్లిదండ్రులు, ప్రముఖులు కొనియాడారు.

బీఆర్ఎస్‌ను ఓడించేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

కాంగ్రెస్ ఎమ్మెల్యేఅభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ - ముషీరాబాద్



బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ డివిజన్ ఆదర్శనగర్ మున్సిపల్ కాంప్లెక్స్, వైయస్సార్ పార్క్, హనుమాన్ టెంపుల్, బాపిస్ట్ చర్చ్ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గెలుపునకు సమీపంలో ఉన్నానని తెలిపారు. బీఆర్ఎస్‌పై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందించకుండా తమ కార్యకర్తలకే ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో తననను భారీ మోజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఆయన వెంట అనిల్ కుమార్ యాదవ్, అరవింద్ యాదవ్, కల్పన యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE RAJENDRA NAGAR, R.R.DISTRICT, At: RAJENDRA NAGAR.
O.S. NO. 611 OF 2023.

Between:
Poreddy Lavanya and others ----PLAINTIFFS.
Vs.
1. The Tahsildar, Rajendera Nagar Mandal, R.R. District.
2. All Concerned. ----DEFENDANTS.

To,
All Concerned.

Please take Notice that the Petitioners filed the above suit for declaration to declare them as the legal heirs of late. Poreddy Raghava Reddy, Any person/s having any objection should appear before Hon'ble Court on 20-12-2023 at 10-30 AM sharp with all documentary evidence either in person or through counsel failing which the matter will be decided by the Hon'ble Court.

(BY ORDER OF THE COURT)
M. PENTA REDDY
Advocate.
COUNSEL FOR THE PETITIONERS
Ph: 98480 96495
Plot No.258/P, Prashanth Nagar Colony, Bandlaguda,Jagir village, Gandipet Mandal, R.R.Dist.

FORMAT C1

(For political parties to publish in the News Papers, Social Media Platrorms & Website of the Party)

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Art)

Name and address of candidate : **Abdul Hameed H.No:8-2-603/B/9/11, Singada Basthi, Khiratabad, HYDERABAD-500034.**
Name of political party : **Independent**
Name of Election : **GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
*Name of Constituency : **60-Khiratabad**

I, **Abdul Hameed** (Name of candidate), a candidate for the abvoementioned election, declare for public
information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	-NA-	-NA-	-NA-	-NA-

B) Details about cases of conviction for criminal offences

(a)	FIR No. with name and address of Police Station Concerned	631/2017 Banjarahills	NA	NA
(b)	Case No. with Name of the Court	Sc.No: 437/2021 I Addl. Metropolitan Magistrate Senior judge	NA	NA
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Secion, e.g. Section.... of IPC. etc.)	302 IPC	NA	NA
(d)	Brief description of offence	Murder	NA	NA
(e)	Whether charges have been framed (mention Yes	NA or NO)	NA	NA
(f)	Whether charges(e) above is Yes, then give the date on which charges were framed	NA	NA	NA
(g)	Whether any Appeal/Application for revision has been filed against the proceedings (Mention Yes or No).	NA	NA	NA

IN THE COURT OF THE HON'BLE VI ADDL JUNIOR CIVIL JUDGE,CUM VI ADDITIONAL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT: AT : L.B.NAGAR
O.S No. 399 OF 2020

Between:
M/s Jasper Industries Private Limited Commercial vehicle dealer Vasantha Cambers,5-10173, Faiteh Maidan RoadBasheerbagh, Hyderabad
Rep by its Authorized Signatory ...Plaintiff
AND
Jillela Shankaraih, S/o J.Yadaiah Aged Major, Occ: Not known R/o H.No. 5-297, Sai Nagar Colony,Saroornagar, Rangareddy Jillalaguda - 500072 ... Defendant

The Plaintiff has filed this OS No. 399/2020 against the defendants for recovery of 2,51,753/- with interest @ 24 % p.a on the claim amount from the date of the suit till realization. The OS is posted on 04.12.2023 for appearance. Objections if any may be filed by 10.30 AM on 04.12.2023

// By order of the Honourable Court//
V.R.N.Prashanth,
Advocate,
6-3-533-535, Villa No.7, Pavani Villas, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-82

IN THE COURT OF THE HON'BLE MACT (II. ADDL. DISTRICT JUDGE) AT NIZAMABAD
O.P.No. 282 of 2022

Between:
Dasari Narsimlu and another Petitioners
And
Sri Bongu Bala Krishna and another Respondents

To
The Respondent No. 1 Sri Bongu Bala Krishna s/o Jagga Rao, aged major, occ u; owner of the Tanker Lorry bearing No .TS-16-UH-7119 R/o H.No. 2-3- 45 3/A, Road No.4, Sainagar colony, Nagole, Uppal, Dist. Medchal, Hyderabad

Take notice that the above named pe titioners filed the above claim petition for grant of compensation under the provisions of 166 (c) of MV Act.. Several ti mes notices sent to you returned unserv ed.

Now the case is posted on 23-01-2024 at 10-30 A.M. for your appearance. You are hereby required to appear before the court either in person or through a pleader failing which the matter will be deiced in your absence.

//BY ORDER OF THE COURT//
V. RAGHUVEER BHUPAL
Advocate, Nizamabad
Cell: 98482 28606

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No. 310 OF 2022

BETWEEN:-
T.V.N.Yugandhar .....Plaintiff
AND
S.Vanisri, ...Defendant

To,
S.Vanisri, W/o.S.Sridhar. D/o.Late S.Venkat Rao,aged about 51years, Occ:Govt. Employee, R/o.Plot No. 53, PLR Luxury Homes, Upparpally, Rajendranagar Mandal, Ranga Reddy District, Hyd.-89.

You are hereby informed that the Plaintiff had instituted the above suit against you seeking for the relief of Perpetual Injunction restraining you from interfering into the suit schedule property i.e., House bearing Municipal Door No.4-1/76, PTIN No.1261109495, on Plot No.21/Part & Plot No.22/Part totally admeasuring 166.5 Sq. Yrds., or 139.19 Sq.Mtrs., in Sy. Nos.5,6,7&8 situated at Pokalwada Village, Manikonda Jagir G.P., Gandipet Mandal, Ranga Reddy District. The summons was also sent to you to the above said address several times in the above suit from the above said Hon'ble Court, but it could not be served on you. Hence, you are hereby informed that the above suit is stood posted to **11.12.2023** for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at **10.30a.m.,** on **11.12.2023,** without fail. If you don't attend the case on that date, the said suit will be decided in your absence. Hence this Notice.

(BY ORDER OF THE COURT)
GAJJALA VENKATA REDDY
ADVOCATE
Chamber of Lawyers' Collective
Plot No.80/B, H.No.11-13-177/1, Road No.3, Green Hills Colony, R.K.Puram, Kothapet, Hyderabad-35
Mobile: 9989286688

Format C-1

(For candidate to publish in News papers, TV)

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (public interest foundation & ors Vs Union of India & Anr.)

Name and address of Candidate : **SAMREDDY SURENDER REDDY @ S SURENDAR REDDY R/o. H.NO. 16-1-391,Reddy Basthi, Near Gandhi Statue, Saidabad, Hyderabad.59**
Name of political party : **BHARATIYA JANATHA PARTY.**
Name of Election : **GENRAL ASSEMBLY ELECTIONS 2023**
Name of the Constituency : **MALAKPET ASSEMBLY CONSTITUENCY -58**

I, **SAMREDDY SURENDER REDDY @ S SURENDAR REDDY** (name of candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl No.	Name Of Court	Case No. And Dated	Status Of Case(S)	Section(S) Of Acts Concerned And Brief De scription Of Offence(S)
1	VIII ADDL CHIEF METRO POLI TAN MAGISTRATE COURT, NAMPALLY.	CC NO.793/ 2023,	Pending	Sections 143,290,341 IPC AND 21/ 76,66-G,67of CPA Whoever Is A Member Of An Unlawful Assembly, Punishment For Wrongful Restraint, Public Nuisance,
2	POLICE STATION. MAILAR DEVPALLY.	FIR NO.286/ 2023	Pending	Section 354(D),506(Ii) Ipc & Sec 4(I)(Ii)(V), 7(1) R/W 6(1) Of Ts Prohi bition Of Ragging Act 1997 & Sec.11 R/W 12 Of Pocso Act-2012 Offence Of Stalking, Criminal Intimidation, Causing Ragging, Sexual Haras sment
3	POLICE STATION MALAKPET	FIR NO.376/ 2023	Pending	*Section 171(H) Ipc And Section 127(A) R.P Act.* Illegal Payments In Connection With An Election And Restrictions On The Printing Of Pamphlets, Posters Etc.
4	POLICE STATION MALAKPET	FIR NO.383/ 23	Pending	*Section 341,188, 171(H) Ipc* Public Nuisa nce,, Illegal Payments In Connection With An Election, Disobedience To An Order Lawfully Promulgated By A Public Servant

(B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

* In the case of election to council of states or election to legislative council by MLAs mention the election concerned in place of name of constituency.

Sd/-
SAMREDDY SURENDER REDDY
@ S SURENDAR REDDY

'ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాలి'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

ప్రజా వ్యతిరేక ప్రభుత్వమైన బీఆర్ఎస్‌ను సాగనంపాలని మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశం మేరకు శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు పలకడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొర్ర రవి, రాము, ముచర్ల ఆనంద్ పాల్గొన్నారు.

'ఇద్దరు దొంగలు కలిసి నా గురించా మాట్లాడేది..?'



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ ఎన్నికల ప్రచారంలో ఇద్దరు దొంగలు రేవంత్ రెడ్డి, మధు యాష్కీ గౌడ్‌లు తన గురించా అనుచిత వ్యాఖ్యలు చేయడం అని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మండిపడ్డారు. ఎల్బీనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని, కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ పై 420 కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. ఆ ఇద్దరు దొంగలు కలిసి తన గురించి మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకరు నోటుకు ఓటు కేసులో దొరికిన దొంగ, మరొకరు పాస్ పోర్టు, వీసాల దొంగ అని ఏద్దేవా చేశారు.

అడ్డగోలుగా మాట్లాడితే సెప్టిక్ ట్యాంక్ లో తొక్కుతాం...

36 ఏండ్ల నుండి తాను కాలనీలో మార్నింగ్ పేరుతో తిరుగుతూ ప్రజా సమస్య పరిష్కరిస్తున్నానని, దీనిని కూడా అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలుగా మాట్లాడితే సెప్టిక్ ట్యాంక్ లో తొక్కుతామని హెచ్చరించారు. దమ్ముంటే అభివృద్ధి విషయంలో మాట్లాడాలని అన్నారు. బీజేపీ అభ్యర్థిపైన ఎనిమిది కేసులు ఉన్నాయని, ఇతరుల ఆస్తులను రాయించుకోవడం నిజం కదా అని ప్రశ్నించారు.

ఎంపీగా ఉండి రేవంత్ రెడ్డి ఏం చేశాడు..?

రేవంత్ రెడ్డి పంచ్ డైలాగ్ పక్కకు పెట్టి..ఎల్బీనగర్ కు ఎంపీగా ఉండి ఏం చేశాడో చెప్పాలని ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి రామ్మోహన్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో సుధీర్ రెడ్డి మూడోసారి గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సాగర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాసరావు, సంగీత ప్రశాంత్ గౌడ్, పద్మనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి



నవతెలంగాణ - నాగోల్

నిరంతరం ప్రజల్లో ఉంటూ, సమస్యలను పరిష్కరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగొని రామ్మోహన్ గౌడ్ అన్నారు. నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొలను చంద్ర శేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్‌లోని నాగోల్ విలేజ్, బండ్లగూడ విలేజ్, జైపురి కాలనీ, నువ్వులబండలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రామ్మోహన్ గౌడ్ మాట్లా డుతూ మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ.. కారు గుర్తుకు ఓటేసి, సుధీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, అనంతుల రాజిరెడ్డి, సుర్వి రాజు గౌడ్, సతీష్ యాదవ్, పంగ శ్యామ్ కుమార్, కట్టా ఈశ్వరయ్య, గోల్కొండ మైసయ్య, నాగోలు సుధాకరా చారి, చెరుకు జంగయ్య గౌడ్, బద్ధం నరేందర్ గౌడ్, బద్దం శ్రీధర్ గౌడ్, మురళి గౌడ్, రావుల రంజిత్ గౌడ్, మైలా శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రోత్సహించండి..

నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధిని ప్రోత్సహించి..తనను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రజలను కోరారు. చంపాపేట డివిజన్ సీనియర్ నాయకులు, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్, పరిసర ప్రాంతాల్లో శనివారం సుధీర్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ సుధీర్ రెడ్డి సహకారం వలనే డివిజన్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి, సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ హద్దులు కూడా తెలియని ఇతర పార్టీల అభ్యర్థులు రాజకీయ పునరావాసం కోసం కాలనీల చుట్టూ చక్కర్లు కొడుతూ, ఓటర్లను వారి గెలుపు కోసం ప్రాధేయపడటం నిజంగా హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ డైరెక్టర్ సిహెచ్ యాది రెడ్డి, సీనియర్ నాయకులు వింజమూరి రాఘవచారి, తిరుపతి కట్ట వెంకటేష్, ఎండి సర్ఫుద్దిన్, కవిత పాల్గొన్నారు.



' మధుయాష్కీ గెలుపు కోసం ప్రచారం చేయాలి'



నవతెలంగాణ - నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ గెలుపు కోసం విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ సీపీఐ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం నాగోలు డివిజన్ పరిధిలోని జైపూర్ కాలనీలో ఉన్న సీపీఐ పార్టీ శాఖ కార్యాలయంలో కన్వీనర్ కందుల సుధాకర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అర్హులకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణను సాధించుకుంటే మన ఉద్యోగాలు మనకే వస్తాయని కలలుగన్న నిరుద్యోగులకు బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నీరే మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మధుయాష్కీ గౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులది కీలక పాత్ర..

నవతెలంగాణ - ఎల్బీనగర్



తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ గుర్తుచేశారు. ఎల్బీనగర్ లో సురభి ఎలైట్‌లో రంగారెడ్డి జిల్లా కోర్టు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధు యాష్కీ హాజరై మాట్లాడారు. న్యాయవాద రక్షణ చట్టం తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. జూనియర్ న్యాయవాదులకు 5 ఏళ్ల వరకు 5000 రూపాయలు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పి.దేవరాజ్, ప్రభాకర్, చెలకని వెంకట యాదవ్, పులి అన్వేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల చైతన్య యాత్రను ప్రారంభించిన మధుయాష్కీ.



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డి అన్నారంలో టీఎస్ఆర్టీసీ కార్మికుల చైతన్య యాత్రను ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో దగాపడ్డ ఆర్టీసీ కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ..ఈ అహంకారపూరిత బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలకాలని కంకణం కట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, టిజెఎస్‌పల్లె వినయ్, సీపీఐ రాజశేఖర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, శంకరయ్య, వెంకటేశం, యాదయ్య, కాసీం, తదితర ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్



ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నాగోలు డివిజన్‌లోని ఆయా కాలనీలలో ఇంటింటీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో యువజన కాంగ్రెస్ నాయకులు వజీర్ నవీన్ కుమార్, కోయుగురా నగేష్ గౌడ్, లింగాల రాజులు తదితరులు పాల్గొన్నారు.

అందరీ సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం..

నవతెలంగాణ- నాగోలు



అందరీ సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. నాగోల్ డివిజన్‌లో కాత్యాయని గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన బీసీ బహుజన సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో మధుయాష్కీ పాల్గొని మాట్లాడారు. 50 శాతం జనాభా ఉన్న మనకు కేవలం మూడు కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు సుధీర్ రెడ్డి మేనిఫెస్టోలో ఉందన్నారు. ఇంతకంటే అవమానం ఇంకొక్కటి ఉంటుందా అని నిలదీశారు. బీసీలకు కులాల వారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, గోపా అధ్యక్షులు మిద్దెల రమేష్ బాబు, చెరకు చిరంజీవి, రాఘవేందర్, స్వతిన్, శైలజ రెడ్డి, నిర్మల పాల్గొన్నారు.

c m y k

ఓటు దేశ చరిత్రనే మారుస్తుంది : చైర్మన్ డాక్టర్ పి. రామ్ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ చరి త్రనే మారుస్తుందని కొత్తపేటలోని శివాని మహి ళా కళాశాల చైర్మన్ డాక్టర్ పి. రామ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిం చారు. ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, దేశ, రాష్ట్ర భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి ఓటు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలు వైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ, కరస్పాండెంట్ వేదిరే సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్ అనిత పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్న ఎంఐఎం



- కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

నవతెలంగాణ - ఎల్బీనగర్

వేసిన రోడ్లను తవ్వి, వాటిపై రోడ్లు వేస్తూ ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లకు దోచి పెట్టడమే ఎంఐఎం పార్టీ అభివృద్ధి అంటూ మలక్‌పేట్ కాం గ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ఓల్డ్ మలక్ పేట్ డివిజన్‌లోని వాటర్ ట్యాంక్, సద్దాం హెూటల్, నూర్ మజీద్, బారగల్లీ, వాహెద్‌నగర్, న్యూ వాహెద్‌నగర్, జియ ఉల్ హగ్ మస్జీద్ ప్రాంతాలలో శనివారం పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ అక్బర్ మాట్లాడుతూ మీ బిడ్డగా వస్తున్నానని, మీ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి ఆశ్వీరిందించాలని కోరారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రోడ్లను అనవసరంగా తవ్వతూ, వాటిపై నాసిరకం రోడ్లు వేస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎం పార్టీ కమీషన్లకు అలవాటు పడి, ప్రజాధనాన్ని దోచేస్తున్నారని ఆరోపించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. మరో వారం రోజులలో మూట ముల్లే సర్దుకొని పోతుందంటూ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ షకీల్, నాయకులు రాజశేఖర్, బాబుశ్రీను, రాధిక , ఆకుల రాజేష్, సీపీఐ నాయకులు మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్తగా
షేక్ సలేహ బావాజీర్

నవతెలంగాణ - సంతోష్ నగర్



అంతర్జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయం సంస్థ హైదరాబాద్ జిల్లా సామాజిక కార్య కర్తగా షేక్ సలేహ బావాజీర్ ఎన్నికయ్యారు. యాకత్‌పురా నియో జకవర్గం మొగల్‌పురా డివిజన్ పరిధిలోని అం తర్జాతీయ ఫౌండర్ అధ్యక్షులు నిరాజ్ సింగ్ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొ హమ్మద్ బషారత్ ఐడి కార్డ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షేక్ సలేహ బావా జీర్ మాట్లాడుతూ సమాజ సేవలో ముందు ఉంటానని అన్నారు. అనంతరం అధ్యక్షులు, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర సంఘం ప్రతి నిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

'సబ్బండ వర్గాలు కారుకే మొగ్గు'



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

ఈ ఎన్నికల్లో సబ్బండ వర్గాలు కారు గుర్తుకే మొగ్గు చూపుతున్నాయని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల, కుంట్లూర్, తట్టిఅన్నారం, ఇందు అరణ్య, హౌసింగ్ కాలనీ, మత్తు గూడ, ఆర్కే నగర్, మర్రిపల్లి తదితర ప్రాంతాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, దండెం రామిరెడ్డిలతో కలిసి శనివారం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నాడు కాంగ్రెస్ హయాంలో ఏ గ్రామానికి వెళ్లినా మంచి నీళ్లు లేక మహిళలు కాళీ బిందెలతో ఆందోళనలు చేసేవారని గుర్తుచేశారు. నేడు తెలంగాణలో ఆ పరిస్థితి ఎక్కడా లేదన్నారు. అభివృద్ధిని ఆకాంశిస్తూ, తనను ఆశీర్వదించి..కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పాశం అర్చన దామోదర్, తొండెపు రోహిణి బ్రహ్మనంద రెడ్డి, పరశురాంనాయక్, సీనియర్ నాయకులు దేవిడి విజయభాస్కర్ రెడ్డి, పాశం దామోదర్, రావుల గోపాల్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, గౌనీ భాస్కర్ గౌడ్, మహిళా నాయకురాలు రేణుక నాగమణి, వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు జన సైనికులతోనే : పవన్ కళ్యాణ్



నవతెలంగాణ- వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి గెలుపు జన సైనికులతోనే అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. సామ రంగారెడ్డికి మద్దతుగా వనస్థలిపురం రైతు బజార్ వద్ద శనివారం ఏర్పాటుచేసిన బహిరంగ సభకు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జన సైనికులంతా సామ రంగారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, ఎల్బీనగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ పొన్నూరు శిరీష, జనసేన పార్టీ గ్రెటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజా లింగం తదితరులు పాల్గొన్నారు.

సామ రంగారెడ్డిని గెలిపించాలని ప్రచారం..



ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 1, టీచర్స్ కాలనీ ఫేస్ 2, సాహెబ్ నగర్ లో శనివారం కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డిలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలంతా డబల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారని, ఈ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, సామ రంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, భూపాల్ రెడ్డి, దామోదర రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ - హయత్ నగర్



బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి నేతృత్వంలో శనివారం మన్సూరాబాద్ డివిజన్లోని లెక్చరర్స్ కాలనీ, టీ నగర్ కాలనీ - వివిధ అపార్ట్మెంట్స్, బాలాజీ నగర్, శ్రీ వెంకటేశ్వర కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్ -2 నుండి పవనగిరి కాలనీ ఫేస్ -1,2లో నుండి బొమ్మల గుడి వరకు ప్రచారం నిర్వహించారు.



సమస్యలను గాలికి వదిలేసిన మంత్రి సబితమ్మ

- మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆరోపించారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ పరిధిలో కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) సతీమణి విజయలక్ష్మితో కలిసి శనివారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తన సొంత ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి.. ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఈసారి మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగరడం.. సబితమ్మను ఇంటికి వెళ్లడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు వేముల నర్సింహ, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలి..



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి..సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం ఆ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీ, హరిపురి కాలనీ, లక్ష్మి నగర్, యాదవ్ నగర్ కాలనీలో శనివారం మహేశ్వరం అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా మహిళా నాయకురాలు తమలపాకుల హర్షలత, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డితో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెం టీలను అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, పగడాల శ్రీశైలం, అక్బర్, పాపీ రెడ్డి కళ్యాణ్ యాదవ్, నాభి, ఇస్మాయిల్, పింటు, సలీం, అలీ, శ్రీశైలం, జాంగిర్, విప్లవ రెడ్డి, నగేష్, నిర్మలా రెడ్డి, రేణుక, స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగం లేకుండా ప్రజాస్వామ్యం లేదు'

నవతెలంగాణ - చైతన్యపురి

రాజ్యాంగం లేకుండా ప్రజాస్వామ్యం లేదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ, బార్ అసోసియేషన్ సంయుక్తంగా శనివారం జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం లభించేలా..సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని వివరించారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను ప్రజలకు రక్షణ కవచాలుగా మార్చారు అని పేర్కొన్నారు. జీవించే హక్కు చట్టం అందరికీ సమానం, రక్షణ హక్కు, స్వేచ్ఛ, దోపిడీని నిరోధించడం, మత స్వేచ్ఛ, అణగారిన వర్గాల రక్షణ, హక్కులకు భంగం కలిగితే నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానానికి ఆశ్రయించే హక్కును ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సమానత్వం ఉండాలని, వివక్ష లేకుండా ప్రజలందరూ హక్కులు పొందేలా రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జీ పట్టాభి రామ రావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాధవ రెడ్డి, అదనపు జిల్లా జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జీలు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.




అసెంబ్లీలో ప్రజల గొంతుకై
సీపీఐ(ఎం) పాదం మోపాలి

- పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

కార్మిక, కర్షక, ప్రజా సమస్యల గొంతుకై అసెంబ్లీలో తన వినికిడిని వినిపించేది ఒక కమ్యూనిస్టులేనని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. అబ్దుల్లా పూర్‌మెట్ ప్రజా సంఘాల కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గడిచిన ఏడు దశా బ్దాలకుపైగా ఎన్నో పార్టీలను చూశాం కానీ ఎవ్వరీ బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మనకు కొత్తేమి కాదని, అందుకే వాటిని ఓడించి అసెంబ్లీలో మన సమస్యలను వినిపించే సీపీఐ(ఎం) పార్టీకి ఓటేయాలని పిలుపు నిచ్చారు. ఈ రాష్ట్రంలో 73వేల పరిశ్రమలో సుమారుగా ఒక కోటీ ఇరవై లక్షల కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. కానీ వారికి కనీస వేతనాలు లేవన్నారు. వారి కోసం ఒక జీవో కూడా లేదన్నారు. స్కీమ్ వర్కర్లైన ఆశాలు, అంగవాడీ, మధ్యాహ్న భోజన కార్మికుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఎవ్వరొచ్చి, ఎవ్వరూ పోయినా కార్మికుల సమస్యలు అలానే ఉన్నాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాల ఉనికి లేకుండా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలపై ధర్నాలు, రాస్తారోకోలు, సమ్మెలు చేసేది కమ్యూనిస్టు పార్టీలేనని, అందుకే అసెంబ్లీలో సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టుల కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడా గట్టుకొని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలంటే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ప్రజలు ఓడించాలన్నారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కార్మికులు, కర్షకులు, ప్రజలు సంఘటితమై, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్, జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ, నాయకులు వీరన్న, వెంకన్న, కనకయ్య, ప్రభాకర్, గుండె శివకుమార్, శంకర్ పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో సెంటిమెంట్ పనిచేస్తుందా..!



నవతెలంగాణ - హయత్ నగర్

పాత మలక్ పేట నుండి పునర్విభజనలో భాగంగా 2009లో ఏర్పాటు అయిన నూతన నియోజకవర్గం లాల్ బహదూర్ నగర్. మొదటి సారి కాంగ్రెస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు 8 మంది కార్పొరేటర్లకు గాను ఏడుగురు టీడీపీ నుండి, ఒకరు కాంగ్రెస్ నుండి గెలుపొందారు. 2016లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అధికారంలో ఉన్నప్పుడు 11మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు గెలిచారు. మూడో సారి ఎన్నికల్లో కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికార బీఆర్ఎస్‌లో చేరాక 2020లో జరిగిన మూడో కార్పొరేషన్ ఎన్నికల్లో 11కు 11మంది బీజేపీ కార్పొరేటర్లు గెలుపొందారు. మరి ప్రస్తుతం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 5,66, 876లక్షల మంది ఓటర్లున్నారు. ప్రతి సారి అభ్యర్థి ఊహించని రీతిలో ఓటర్లు షాక్ ఇస్తూ వస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ఒకే పార్టీకి చెందిన వారే ఉండాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ ఓటరు నాడీని పసిగట్టలేని ఎమ్మెల్యే అభ్యర్థులు మాత్రం మొత్తం గెలిచిన కార్పొరేటర్లు తమ పార్టీకే చెందిన వారు కావడంతో ఇక నా గెలుపు నల్లేరుమీద నడకే అన్నట్లు ధీమాగా ఉండడం, ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా రావడంతో రాజకీయ సమీకరణాలు, విశ్లేషకులను సైతం విస్మయానికి గురి చేస్తున్నారు. అదేవిధంగా ఎల్బీనగర్ లో ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అధికారంలో ఉండటంతో కార్పొరేటర్లు 9మంది బీజేపీ, ఒక కాంగ్రెస్, ఒక బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. మెజార్టీగా బీజేపీ కార్పొరేటర్లు ఉండడంతో ఆ పార్టీ అభ్యర్థి పూర్తిగా గెలుపు ధీమాతో ఉన్నారు. కానీ గత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ గణాంకాలను పరిశీలిస్తే మాత్రం నిండుగా కార్పొరేటర్లు ఉన్న పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలిచిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. ఒకవేళ కార్పొరేటర్లు మనస్ఫూర్తిగా పనిచేయకపోవడం లేదనే విమర్శలతోనే ఓటమి పాలయ్యామని పోస్ట్ మార్టం తరువాత తెలుస్తోంది. గతంలో కూడా 11మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆ పార్టీ అభ్యర్థి గెలుపునకు సహకరించక పోవడంతో ఓటమి చెందినట్లు సోషల్ మీడియాలో అప్పట్లో ఆడియోలో బయటకు వచ్చాయి. 2023 నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గత ఎన్నికల్లో సెంటిమెంట్ పనిచేస్తుందా, లేక బీజేపీ అభ్యర్థిని ఉన్న 9మంది కార్పొరేటర్లు గెలిపిస్తారో, ఓడిస్తారో చూడాలి మరి.

మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి : సబితమ్మ



నవతెలంగాణ - మీర్ పేట్

మీ ఇంటి ఆడబిడ్డగా ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని 12,13,29,30,31,32,33,34,35,36 డివిజన్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జటావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీ, రాహుల్‌లతో తెలంగాణకు న్యాయం జరుగదు..కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు. కరోన కష్టాల్లో, వరద నష్టాల్లో కనిపించని వారు.. నేడు ఓట్ల కోసం ప్రజల ముందుకు వస్తున్న వారికి, ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉండి, చివరి శ్వాస వరకు మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం సేవ చేసే తనకు ఓటు వేస్తారో ఆలోచించాలని సూచించారు. నాడు వర్షాలు వస్తే ఇపుడు పోటీలో ఉన్న నాయకులు ట్రాక్టర్ లో తిరిగితే, మోకాల్లోతు నీళ్లలో నేను తిరిగానని గుర్తుచేశారు.

సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400 కే గ్యాస్, రూ. 2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు రూ 5 వేలు, రూ.4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ రూ.6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3 వేలు, రైతు బీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కలిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ మేనిఫెస్టో..



నవతెలంగాణ - చైతన్యపురి

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ మేనిఫెస్టో అని మహేశ్వరం నియోజకవర్గం ఆ పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి అన్నారు. మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆర్కేపురంలో శనివారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే సబితమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్ నికిల్ రెడ్డి, జాహీరా, సోనీ తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మ గెలవడం ఖాయం.. మెజార్టీ కోసమే ప్రచారం..

నవతెలంగాణ - మీర్‌పేట్

ఈ ఎన్నికల్లో మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలవడం ఖాయం కానీ..భారీ మెజార్టీ కోసమే ఇంటింటి ప్రచారం చేస్తున్నామని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె శిశుపాల్ రెడ్డి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ పరిధిలో శనివారం కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి, ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందాలంటే.. కారు గుర్తుకు ఓటేసి, సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సునీత బాలరాజు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ రెడ్డి, వెంకటయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలి



- కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణరావును భారీ మెజారిటీతో గెలిపించాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దర్ నగర్‌లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో గడపగడపకు ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరికి జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీవీఆర్ మోడల్ హై స్కూల్లో "ప్రాజెక్ట్ బెస్ట్ లెర్నింగ్" (PBL)



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అపురూపలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్‌లో శనివారం ప్రాజెక్ట్ బేస్డ్ లర్నింగ్ (PBL) అట్టహాసంగా నిర్వహించారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో 7వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు మ్యాథమెటిక్స్ , సైన్స్, సబ్జెక్ట్స్ ఆధారంగా ప్రాజెక్ట్ బెస్ట్ లెర్నింగ్ (PBL) కార్యక్రమం నిర్వహించారు. వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ వంటి విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ పెరిస్కోప్, మల్టిపుల్ ఇమేజెస్, ప్రాజెక్ట్ చాట్స్ ద్వారా చక్కగా వివరించి అందరిని ఆకట్టుకున్నారు. మాథెమాటిక్స్, ట్రయాంగిల్స్ రకాలు కాంగ్రెన్సీ, బార్ గ్రాఫ్ యాంగిల్స్, ఫ్రాక్షన్స్ ,మొదలగు వాటి గురించి చిన్నారులు అద్భుతంగా వివరించారు. సందర్శించడానికి వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలు నమూనాలను తయారుచేసి ప్రదర్శిస్తూ వివరించారు. ఈ ప్రాజెక్ట్ బెస్ట్ లెర్నింగ్ (PBL) విధానం ద్వారా తమ చిన్నారులకు ఉత్తమమైన శిక్షణ ఇస్తున్న టీవీఆర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తయారుచేసి సహకరించిన తల్లిదండ్రులకు ప్రాజెక్ట్ బెస్ట్ లెర్నింగ్ (PBL) నిర్వహించి నిష్ణాదులుగా తీర్చిదిద్దిన అధ్యాపక బృందానికి విద్యార్థిని విద్యార్థులను టీవీఆర్ యాజమాన్యం అభినందించింది. డిసెంబర్ 2న జరిగే టీవీఆర్ గ్రూప్ ఇంటర్ స్కూల్ ప్రాజెక్ట్ బెస్ట్ లెర్నింగ్ (PBL) కాంపిటీషన్ నిర్వహించబోతున్నామని తెలిపారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



- కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని డీపీ కాలనీ, జనప్రియ, ఎస్ఆర్ నాయక్ నగర్, మోడీ బిల్డర్స్, అపురూప కాలనీ, రామ్ రెడ్డి నగర్ బస్తీలలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి కూన శ్రీశైలం గౌడ్‌కి మద్దతు తెలిపారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలకగా, యువకులు భారీ క్రేన్ సహాయంతో గజమాల సమర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో కమల వికాసం తథ్యమని, బీజేపీ ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు డ్రామాలు ఆడుతున్నారన్నారు. కేసీఆర్ చెప్పినవాళ్లకే కాంగ్రెస్ టికెట్లు ఇచ్చారని అన్నారు. పేదలకు ఇండ్లు రావాలన్న, నిరుద్యోగులకు న్యాయం జరగాలన్న బీజేపీ రావాల్సిందేనని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పుట్టిన ప్రతి ఆడ బిడ్డపై రూ.2 లక్షలు డిపాజిట్ చేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి పదిలక్షల రూపాయల ఆరోగ్య భీమా కల్పిస్తామని తెలిపారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంది శ్రీరాములు, విగ్నేష్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, బొబ్బ ప్రసాద్, గుబ్బల రమణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు అస్త్రాలు



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలే మూడోసారి అధికారంలోకి రావడానికి అస్త్రాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం డివిజన్ పరిధిలోని సోమయ్యనగర్, రింగ్ బస్తీ, పొలాల బస్తీ, మగ్దుమ్ నగర్ ప్రాంతాలలో పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా దిశగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని మరోసారి బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, యువజన విభాగం నాయకులు కొలుకుల జై హింద్, బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగోపుల బాబుగౌడ్, మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరిగౌడ్, మాజీ అధ్యక్షులు బొగ్గుల సురేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, బాలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్విజ్ ప్రోగ్రామ్‌కు మంచి స్పందన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరెడ్ మెట్ ప్రాంతంలోని హెలెన్ కెల్లర్స్ వికలాంగుల కళాశాల, పాఠశాల సేవ ఇన్ యాక్షన్ బెంగళూరు సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్విజ్ ప్రోగ్రామ్‌కు మంచి స్పందన వచ్చింది. 300 మంది పిల్లలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈక్విజ్ ఏబుల్ ఆర్టిజం పిల్లలు, సీపీ పిల్లలు, చెవిటి, మూగ, బుద్ధి మాంధ్యత గల అంధులైనటువంటి విద్యార్థులు కార్యక్రమం లో పాలు పంచుకున్నారు. కేఎల్ఎం ఆడిటోరియం వికలాంగ విద్యార్థులతో పూర్తిగా నిండిపోయింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు చాలా చక్కగా ఈ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్, కమిషనర్ బి.శైలజ హజరైనారు. ఈ క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు విన్నర్స్‌కు రూ 10,000, రన్నర్స్‌కు 6,000 చొప్పున నగదు, జ్ఞాపకలను, సర్టిఫికెట్‌లను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ క్విజ్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ఎంతమంది పిల్లలతో నిర్వహించడం, వికలాంగులకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, పట్టుదలను, ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాబోయే రోజుల్లో నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి లయన్ డాక్టర్ ఏ నటరాజు, భారతదేశ రాష్ట్రపతిచే 2023 సేవా రత్న అవార్డుగ్రహీత, అదేవిధంగా సేవ ప్రతినిధి జెఎస్ నాగ భూషణం గెస్ట్ ఆఫ్ హానర్ గాను, అలాగే స్పెషల్ ఇన్ వైటీగా డాక్టర్ చిక్కహరి కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ బ్యాంక్ ఆఫ్ బరోడా, లయన్, హెలెన్ కలర్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకులు ఉమర్ ఖాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలి



- యూనివర్సిటీ ఓఎస్‌డి ప్రొపెసర్ బి.బాలు నాయక్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలనీ యూనివర్సిటీ ఓఎస్డి ప్రొపెసర్. బి.బాలు నాయక్ అన్నారు. జేఎన్‌టీయుహెచ్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న యూనివర్సిటీ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. శనివారం యూనివర్శిటీ ఆవరణంలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో 12 టీంలు పాల్గొనగా బాలుర విభాగంలో మర్రి లక్ష్మారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు ప్రథమ స్థానం సాధించగా జేఎన్టీయూ యూనివర్శిటీ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. బాలికల విభాగంలో జేఎన్టీయూ యూనివర్శిటీ జట్టు ప్రథమ స్థానం, బోజిరెడ్డి మహిళా కళాశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. గెలుపొందిన క్రీడాకారులకు ఆయనతో పాటు జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రంజిత్ కుమార్‌లు పాల్గొని బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచి ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ హెచ్ స్పోర్ట్ బోర్డ్ సెక్రెటరీ ప్రొఫెసర్. దిలీప్, పిడి అశోక్, టౌర్నమెంట్ నిర్వాహకులు ప్రణయ్ భాస్కర్, అజయ్, గిరి తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో నియోజక వర్గంలోని మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ అసోసియేషన్ సభ్యులు, ఈ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు తమ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. నియోజకవర్గంలో కృష్ణారావు ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో సైతం అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ విజయం సాధించాలన్నారు. ఈ నెల 30వ తారీకున జరిగే ఎన్నికల్లో నియోజక వర్గంలోని, 2,2,20 మెడికల్ షాపుల యజమానులు బీఆర్ఎస్ పార్టీకే సంపూర్ణ మద్దతు తెలుపుతామని ప్రకటించారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

14

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

కృష్ణారావుకి తెలంగాణ యూనివర్సిటీల మద్దతు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి తెలంగాణ యూనివర్సిటీల మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కూకట్ పల్లి ప్రజలకు తెలంగాణ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్, తెలంగాణ యూనివర్సిటీల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర చైర్మెన్ ఎరవెల్లి జగన్, బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు చైతన్య యాదవ్, జాన్ మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ముస్లిం మైనారిటీల సంక్షేమం



- కాంగ్రెస్ వైపే ముస్లింల చూపు
- ఆల్ ఇండియా మైనార్టీ విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని ఆల్ ఇండియా మైనారిటీ విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి అన్నారు. శనివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం చింతల్ డివిజన్ పరిధి , రోడా మేస్త్రి నగర్‌లో ఏర్పాటుచేసిన ముస్లిం మైనారిటీ సమావేశానికి ఆయనతోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి, శివాజీ నగర్ ఎమ్మెల్యే రిజ్వాన్ హర్షద్, లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనారిటీలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో ముస్లింలకు సరైన ప్రాధాన్యత ఉండేదని ప్రస్తుతం రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్లు అమలు కాక విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ముస్లిం మైనారిటీలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అందుకు ముస్లిం సోదరులందరూ కాంగ్రెస్‌కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ముస్లిం మైనారిటీలు అత్యధికంగా ఉన్నారని వారి సంక్షేమానికి పాటుపడతానని తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు నిజాం భాయ్, లాయిక్ భాయ్ ,నాయబ్ రసూల్, అంజాద్ భాయ్, సీపీఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఉమా మహేష్, యూసుఫ్, శ్రీనివాస్, గుంజ శ్రీనివాస్, పండారి, జేమ్స్, సొంటిరెడ్డి పున్నారెడ్డి, జహంగీర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. పలు పార్టీల నాయకులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ తమదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకున్నారు. నోటు కోసం ఓటును అమ్ముకోవద్దని... భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను రూపొందించిందన్నారు. శనివారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, కుమ్మరిబస్తీ, చంద్రయ్యనగర్, కుర్మ బస్తీ, భోళాశంకర్‌నగర్‌లో గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు, పింఛన్లను ఇప్పిస్తానన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించకుండా సంపన్న వర్గాల వారికే అమ్ముకున్నారన్నారు. నెలకు లక్షల రూపాయల అద్దె వచ్చే వారికి దళితబంధు ఇచ్చినారు, కమిషన్లు దండుకున్నారన్నారు. బీసీ బంధు సొంత పార్టీ వారికి ఇచ్చారు. మైనారిటీ బంధు పథకాన్ని పూర్తిగా నీరుగార్చారు. సొంత స్థలం ఉన్న పేద వారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఇస్తామన్న మూడు లక్షల రూపాయలను ఇవ్వలేదన్నారు. గతంలో మేము చేసిన అభివృద్ధిని చూసి ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటువేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ 2023 టూన్ ఫెస్ట్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ పరిధిలోని హైదరాబాద్ క్యాంపస్ ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2023 టూన్ ఫెస్ట్‌ను శనివారం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో హాజరైన కార్యక్రమాన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించే ఎన్జీవో షాన్ కేర్ ఫౌండేషన్ వారి బడుగు వర్గాల పిల్లలతో కలిసి ఆర్కిడ్స్ టూన్ ఫెస్ట్ ఎంతో కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతదేశ ప్రఖ్యాత ప్లే బ్యాక్ సింగర్, బహుముఖ గాత్ర కళాకారుని గీతా మాధురి హాజరు కాగా ఆర్కిడ్స్ స్కూల్ ఇంటర్నేషనల్ అకాడమిక్స్ వి.పి డాక్టర్ కవితా నాగ్పాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత గాత్ర కళాకారిణి గీతా మాధురి మాట్లాడుతూ తాను ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ టూన్ పెస్ట్ కు హాజరవడం సంతోషకరమని విద్యార్థులు ఎంతో క్రియేటివిటీ కనబరిచి వారు తమ గొప్ప ప్రతిభను కనబరిచారన్నారు. స్కూలు యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన వారిలో నిజమైన కళాకారులుగా, సెలబ్రెటీలుగా భవిష్యత్తులో రాణించడానికి ఇటువంటి ఈవెంట్లు దోహదపడతాయని తెలిపారు. అనంతరం డాక్టర్ కవిత నాగ్పాల్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రముఖ ఇంటర్నేషనల్ కె12 స్కూల్లో ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ ఒకటిగా గుర్తింపు పొందిందని, విద్యార్థులను సామాజిక బాధ్యత యొక్క భావనను భావనను మనసులో నాటు కొనేలా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ టూన్ ఫెస్ట్‌కి వచ్చి తమతో సహకరించినందుకు షాన్ కేర్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అగాప్ డోర్కస్ షాన్ కేర్ ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్‌తో కలిసి టూన్ ఫెస్ట్ ను నిర్వహించడంతో ఆర్కిడ్స్ విద్యార్థులతో మా ఫౌండేషన్ పిల్లలు కలిసి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతగానో ఆనందాన్నిచ్చిందని యాజమాన్యానికి కృతజ్ఞతల తెలిపారు. టూన్ ఫెస్ట్2023 విద్యార్థుల అరుదైన టాలెంట్లను వెలికి తీసిందని డిజిటల్ కార్యకలాపాలు, కార్టూన్ తయారీ, మ్యాగజిన్ కవర్ పోటీ, డిజిటల్ మ్యాగజిన్ కవర్లను డిజైన్ చేసే అవకాశం ఇవ్వడంతోపాటు ఆర్టిస్టిక్ మిక్స్ లోకి టెక్నాలజీని తీసుకొచ్చిందని తెలిపారు. అలాగే విద్యార్థులు డాన్స్ పోటీలు వంటి ఉత్సాహవంతమైన ప్రతిభలను ప్రదర్శించడంతో విద్యార్థుల వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందంతో హర్షధ్వనుల మధ్య ఈవెంట్‌ను ముగింపు చేశారు.

బీజేపీతోనే తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి అవడం ఖాయం



- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్
- బీజేపీ అభ్యర్థి శ్రీశైలం గౌడ్‌నీ గెలిపించండి

నవతెలంగాణ-దుండిగల్

దశాబ్దాల కాలంగా వెనకబడిన వర్గాలకు న్యాయం జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఈసారి బీసీ ముఖ్యమంత్రి అవడం ఖాయంగా కనిపిస్తుందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో జనసేన పార్టీతో కలిసి నిజాంపేటలోని దేవాలయం వద్ద నుండి రోడ్ షో ,భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌లు హాజరై బీజేపీ నాయకులు, కార్యకర్తలతో, జనసేన పార్టీ కార్యకర్తలతో భారీగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వివిధ వివిధ రాష్ట్రాల్లో జరుగుచున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సైతం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం రావడం బలంగా కనిపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ మరింత బలపడుతుందని అలాగే కుత్బుల్లాపూర్‌తోపాటు అనేక నియోజకవర్గాల్లో బీజేపీ విజయ డంక మోగిస్తుందని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరు ఈ ఎన్నికలలో జనసేన, బీజేపీతో పోటీ చేస్తున్న అభ్యర్థులను భారి మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం భారీ ఎత్తున బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు



- కాంగ్రెస్ యువ నాయకులు విశాల్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గార్డెన్ బస్తీ, సీపీఆర్ కాలనీలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీ కె.పి. విశాల్‌గౌడ్ నిర్వహించారు. గతంలో గార్డెన్ బస్తీలో అభివృద్ధి పనులు చేసింది తామేనన్నారు. బస్తీలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ గ్రామానికి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పేద ప్రజల వైద్య చికిత్స కోసం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్ల చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొదన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటువేసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.వి రాజు, గన్నబోయిన యాదగిరి ముదిరాజ్, సురేష్, రషీద్ పాల్గొన్నారు.

మేడ్చల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్‌లో కాంగ్రెస్ విజయం ఖాయ మని మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు, లక్ష్మాపూర్ ఉపసర్పంచ్ కటికెల వైద్యనా థ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మూడుచిం తలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా హెయిర్ సెలూన్, హెూటళ్లు, కిరాణా, కూరగాయల తదితర వ్యాపా రులకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిసరి నర్సింహులు, మండల యువ నాయకులు కటికెల గోపి, సీనియర్ నాయకులు క్యాసారం అశోక్ చారి, కావడి ప్రకాష్, మోహన్, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

- బీసీపీఎఫ్ పిలుపు



నవతెలంగాణ-జవహర్‌నగర్

హైదరాబాద్ నగరంలో భూములు అమ్మే బీఆర్ఎస్‌ను, దేశంలో కుల గణన చేయని బీజేపీ పార్టీలను చిత్తుగా ఓడించాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్ పిలుపు నిచ్చింది. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ వైఖరిపై మేడ్చల్ జిల్లా జవహర్ నగర్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ పొలిటికల్ ఫ్రెంట్ అధ్యక్షులు ప్రొఫెసర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ పార్టీ తీరని నష్టం కలిగే ప్రమాదం ఉందని తెలిసి కూడా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సహకారం చేసిందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక జరిగిన మొదటి ఎన్నికల్లో తెలంగాణ ఏర్పాటును తమకు అనుకూలంగా మలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలం కావడంతో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. కేసీఆర్ ఉద్యమ లక్ష్యాలకు, ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా కుటుంబ పాలన కొనసాగించారని పేర్కొన్నారు. తెలంగాణ సెంటిమెంటును తన స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కొన్నేండ్లుగా బీసీల సమస్యల పట్ల నిరంతరం పోరాటం జరుపుతూనే మరోవైపు అనేక ప్రజా సంఘాలతో కలిసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలతో అభివృద్ధి రాజాధికారం ధ్యేయంగా కృషి చేస్తున్న బీసీ పొలిటికల్ ఫ్రెంట్ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాల్సిందిగా పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు.

బీసీలు, ఎంబీసీలు, సంచార జాతుల జీవితాలతో చెలగాటమాడే విధంగా వారిని అభివృద్ధికి అధికారానికి దూరం చేయడానికి చేసే ప్రయత్నాలను తిప్పి కొట్టడానికి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రెండ్ జనరల్ సెక్రెటరీ సమ్మయ్య, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాచారి, శైలేష్, సందీప్ పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డి తీరుపై మండిపడ్డ కురుమలు

- కురుమ సంఘం ముసుగులో మంత్రి మల్లారెడ్డి అనుచరుల వీరంగం
- కురుమలతో పాటు జర్నలిస్టులపై దాడికి దిగిన బీఆర్ఎస్ నాయకులు
- మేడ్చల్ జిల్లా షామీర్‌పేట్‌లోని సెలబ్రిటీ రిసార్ట్‌లో ఘటన
- శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



నవతెలంగాణ-శామీర్‌పేట

మండల కేంద్రంలోని సెలబ్రిటీ రిసార్ట్‌లో మేడ్చల్ జిల్లా కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనం పేరుతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కురుమ సంఘం నాయకులు, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కురుమ సంఘం ఆత్మీయ సమావేశం ఏర్పరచుకొని మంత్రి మల్లారెడ్డికి జై కొట్టడంపై అక్కడికి వచ్చిన కురుమ కులస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కురుమ కుల సంఘం పేరు చెప్పి మల్లా రెడ్డి కళాశాలకు చెందిన వ్యాన్లలో కులస్తులను తరలించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని చెప్పడంతో అక్కడికి వచ్చిన కురుమ కులస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో కురుమలకు సంబంధించిన సమస్యలపై కాకుండా బీఆర్ఎస్‌కు అనుకూలంగా మాట్లాడడంతో ఒక్కసారిగా గొడవ చోటు చేసుకుంది. దీంతో స్టేజిపై ఉన్న నాయకులు కింద ఉన్న కురుమకుల సభ్యులపై దాడికి దిగారు. అంతేకాకుండా గొడవను ఆపడానికి ప్రయత్నించిన జర్నలిస్టులపై తీవ్ర పదజాలంతో దూషిస్తూ వారిపై కూడా దాడి దిగారు. అనంతరం జర్నలిస్టులు శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో దాడికి దిగిన వ్యక్తులపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దీంతో అక్కడికి వచ్చిన కురుమ సంఘం సభ్యులు ఒక పార్టీకి కొమ్ము కాస్తూ సంఘాన్ని, సంఘ విలువల్ని తాకట్టు పెట్టేలా ప్రయత్నిస్తున్న నాయకులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇచ్చే డబ్బులకు అమ్ముడుపోయి ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేసి సంఘ సభ్యులను మోసం చేయొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా నుండి వచ్చిన కురుమలు నిరాశగా వెనుతిరిగి వెళ్లారు.

బోడుప్పల్ బీజేపీకి భారీ షాక్..

- కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ ప్రధాన కార్యదర్శి వెంకటాచారి

నవతెలంగాణ-బోడుప్పల్

అసెంబ్లీ ఎన్నికల వేళ బోడుప్పల్ బీజేపీకి భారీ షాక్ తగిలింది. శనివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటచారి కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వెంకటచారీ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకే విధానాన్ని అమలు చేస్తున్నాయని అందుకే పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

బొమ్మరాసి పేట వైన్స్‌లో చోరీ

నవతెలంగాణ-శామీర్‌పేట

గుర్తు తెలియని దుండగులు వైన్స్ షాపులో చొరబడి మద్యం బాటిళ్లు దొంగిలించిన ఘటన శనివారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మరాసిపేటలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మరాసిపేటలో నవీన్‌గౌడ్ అనే వ్యక్తి శ్రీరేణుక ఎల్లమ్మ వైన్స్ మెయింటెనెన్స్ చూసుకుంటూ వైన్స్ పక్కనే బేకరీ షాప్ నడిపిస్తున్నాడు. రోజులాగా శుక్రవారం రాత్రి 10 గంటలకు వైన్స్ బందు చేసి షటర్‌కు తాళం వేసి ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయం వెళ్లి చూసేసరికి మూడు బ్లాక్ అండ్ వైట్ 750ఎం ఎల్ బాటిళ్లు, పది బీ7 750ఎంఎల్ బాటిళ్లు, నాలుగు గ్రీన్‌డీర్ 750ఎంఎల్ బాటిళ్లు, బీర్లు కనిపించకపోవడంతో నవీన్ శామీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

100 మంది డైనమిక్ వ్యవస్థాపకులతో సంఘం నిర్మాణం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వ్యూహాత్మక పెట్టుబడులు, వ్యాపార సమ్మేళనాలను కోరుకునే 100 మంది డైనమిక్ వ్యవస్థాపకులతో లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ సంఘాన్ని నిర్మిస్తున్నది. లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ అనేది ఒక సభ్యులతో మాత్రమే కూడిన కమ్యూనిటీ. ఇది వ్యాపార నాయకులు, వ్యవస్థాపకులు, ఏంజెల్ ఇన్వెస్టర్‌లను పరస్పరం వృద్ధి చేయడానికి వారి సామూహిక వనరులను ఉపయోగించడం ద్వారా ఏకం చేస్తుంది. లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ 2022లో డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్ మోహిన్ష్ యెర్రాతో ప్రారంభించబడింది. కేవలం 18 నెలల్లో, 100 మంది వ్యాపారవేత్తలకు మించి సభ్యత్వాన్ని పొందింది. లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ మోహిన్ష్ యెర్రా మాట్లాడుతూ, 'ఎల్ఐఓలో తాము వ్యాపార సంఘానికి ఆర్థిక సేవల ను అందించే విధానాన్ని పునర్నిర్వచించటానికి, నెట్‌వర్కింగ్ ఆపరేటింగ్ విధానాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాం. ఎల్ఐఓ అనేది సభ్యులతో-మాత్రమే కూడిన సంఘం. ఆర్థిక, సాంకేతిక వనరులను అన్‌టాప్ చేయడం ద్వారా, పరస్పర వృద్ధికి వాటిని ఉపయోగించుకోవడం ద్వారా దేశవ్యాప్తంగా వ్యాపార యజమానులు, వ్యవస్థాపకులు, ఏంజెల్ పెట్టుబడిదారుల మధ్య అంతరాన్ని తగ్గించడంతో కొత్త శకానికి నాంది పలకాలని లక్ష్యంగా పెట్టుకుంది' అని తెలిపారు.

జీవ పరిణామక్రమంపై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అంతర్జాతీయ జీవ పరిణామ దినోత్సవం సందర్భంగా భాష్యం హై స్కూల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ ఆవరణలో "జీవ పరిణామక్రమము అంశంపై సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ విజ్ఞాన వేత్త సైంటిస్ట్ కర్రె మల్లేశం హాజరై ప్రసంగించారు. డార్విన్ పరిణామ సిద్ధాంతం ప్రపంచ విజ్ఞాన శాస్త్రంలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. మత గ్రంథాలలో చెప్పిన విధంగా జీవం దాని పుట్టుక మనిషి ఆవిర్భావం ఒక రోజులోనూ ఏర్పడింది కాదని, అది దీర్ఘకాల పరిణామ క్రమం అని నిరూపించారు. దీనిని ఆనాడు చర్చి మతాధిపతులు తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. అయినా జీవం న్యాచురల్ సెలక్షన్స్ ద్వారా తన రూపాన్ని తన స్వభావాన్ని మార్చుకుంటూ ముందుకు సాగిందన్నారు. వాతావరణ పరిస్థితులకు తట్టుకుని నిలబడ్డావే మనుగడ సాధించావని, తట్టుకోలేనివి అంతరించిపోయావని చెప్పారు. జీవం ఏకకణ జీవి నుండి మహెూన్నత మానవుడు వారికి పరిణామ క్రమం ఎంతో సంక్లిష్టంగాను సాగిందన్నారు. మత భావనలో ఉన్న తప్పుడు సూత్రీకరణ పాటించడం నష్టకరమని శాస్త్రవిజ్ఞానం రుజువు పరిస్తే వాటిని అనుసరించాలని చెప్పారు. పూర్వీకుల కన్నా నేడున్న మనం జ్ఞానంలో ముందుంటామని మా కన్నా మా పిల్లల కు మరింత జ్ఞానం ఉంటుందన్నారు. మన మెదడులో అనేక విజ్ఞానం ఉంటుందని వాటిని సక్రమంగా వినియోగించుకుని ముందుకు సాగాలన్నారు. యాదగిరిరావు మాట్లాడుతూ.. ఎవల్యూషన్ డే సందర్భంగా విద్యార్థులందరూ పరిణామ క్రమాన్ని సక్రమంగా అర్థం చేసుకోవాలని అన్నారు. గర్భంలో పిండం ఏకకణ జీవి నుండి వివిధ రూపాలుగా పరిణామ క్రమం జరిగి 9 నెలలకు సంపూర్ణ మనిషి రూపం వస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ అమర్ మాట్లాడుతూ జీవం నీటిలోనే ప్రథమంగా ఏర్పడిందని, తరువాత ఏకకణ జీవిగాను, బహుకణ జీవిగాను ఉభయ చర్యలుగాను చివరికి మానవుడు దశవరకు పరిణామం చెందిందని చెప్పారు. నీటిని ఒక బౌల్లో పెట్టి కొద్దిరోజులు నిల్వ ఉంచితే అందులో జీవాలు చివరికి నాచు లాంటి జీవజాలం ఆవిర్భవిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు జి శివరామకృష్ణ, శ్రీమన్నారాయణ, శారద, భాష్యం స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ అమర్ కర్రె మల్లేశంకు, స్ఫూర్తి గ్రూప్‌కు మెమొంటోలు అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
16
ఆదివారం | నవంబర్ 26 2023 | www.navatelangana.com

వామ పక్ష వాది రాజేంద్ర ప్రసాద్‌కు నృత్య నివాళి



నవతెలంగాణ-కల్చరల్

వామ పక్ష వాది అభ్యుదయ భావకుడు యలవర్తి రాజేంద్ర ప్రసాద్ సంస్మరణగా శిఖరం ఆర్ట్స్, శంకరం వేదిక సంయుక్తం గా శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై బాల తేజం పుర స్కా రాలు బాలల దినోత్సవం పురస్కరిం చుకొని నృత్య ప్రదర్శన జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ సాహి తీవేత్త ఆచార్య టీ.గౌరీ శంకర్ పాల్గొని మాట్లా డుతూ భవిష్యత్తు భారత దేశానికి ఆశా జ్యో తులు నేటి బాలలు అన్నారు. వారిని సక్రమ మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లి తండ్రులు గురువులదేనన్నారు. అధ్యక్షత వహించిన టీ.వీ.ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షులు షరీఫ్ రాజేం ద్రప్రసాద్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వారని అయన లేక పోవటం సం స్మృతిక సంస్థలకు లోటు అన్నారు. సంస్థ స్థాపకుడు గొల్ల కృష్ణ రాజేంద్ర ప్రసాద్‌తో తనకున్న సాన్ని హిత్యాన్ని గుర్తు చేసుకున్నారు నవ్య స్వప్న డాన్స్ అకాడెమీ శిష్యబృందం నాట్య అంశాలు ఆకట్టుకున్నాయి.

ఎన్ఐఎన్‌లో చిరుధాన్యాలపై సదస్సు



నవతెలంగాణ-ఓయూ

చిరుధాన్యాల వినియోగం పెరిగితేనే ప్రకృతితో పాటు మానవాళికి ఆరోగ్య కరమైన భవిష్యత్తు ఉంటుందని నీతి ఆయోగ్ సీనియర్ సలహాదారు నీలం పటేల్ అన్నారు. శనివారం తార్నాక లోని జాతీయ పోషకాహార సంస్థలో సెమినర్ హాల్లో న్యూట్రిషన్ సొసైటీ ఇఫ్ ఇం డియా ఆధ్వర్యంలో 'ఆరోగ్యానికి పోషకా హా రం' (న్యూట్రి సిరియల్స్ ఫర్ వన్ హెల్త్) అన్న అంశం పై రెండు రోజుల పాటు నిర్వహించ నున్న వార్షిక జాతీయ సదస్సుకు మొదటి రోజు ఆమె కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పూరతన కాలం నాటి ఆహారపదార్థాల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉం టుందన్నారు. నేడు రసాయనాలతో కలిసి వస్తున్న వాటి కంటే పోషక ధాన్యాల వినియో గం పెంచాలన్నారు. ప్రభుత్వం వీటిపై ప్రజల్లో అవగాహన పెంచడానికి అనేక రకాల కార్య కమాలు చేపడుతుందన్నారు.అందులో భాగం గా చిరుధాన్యాల వినియోగం పెరగాలని భార త ప్రభుత్వం 2018 సంవత్సరంను మిల్లెట్ ఇయర్‌గా ప్రకటించినట్లు తెలిపారు. వివిధ పరిశోధనల ఫలితాన్ని చూపుతూ భారత ప్రభుత్వం చిరుధాన్యాల ఉపయోగాలు, వాటి వినియోగం పెరగలన్న ఆలోచనను యూఎన్ (అంతర్జాతీయ)ఏజెన్సీలకు తెలడం వల్ల 2023ను చిరు ధాన్యాల అంతర్జా తీయ సంవ త్సరంగా ప్రకటించారని వివరిం చారు. ఈ చర్చల్లో ఎర్నాకులం యూనివర్సిటీ అసోసియే ట్ ప్రొ డా.రిజోఎం.జాన్, హైదరాబాద్ ఎన్ఐ ఎన్‌శాస్త్రవేత్త డా.సుబ్బారావు, న్యూస్ ఢిల్లీకి చెందిన అర్పిత ముఖర్జీ, డా. విలియం జాయ్ లు పలు సవాళ్ళను చర్చించారు. సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల యూనివర్సిటీలకు చెందిన 1300మంది డెలిగే ట్స్, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యా ర్థులు హాజరై పరిశోధన పత్రాలను సమర్పిం చారు.

అనంతరం ఎన్ఐ ఎన్ ఆవర ణంలో పలువురు విద్యార్థులు వారివారి పరి శోధనల ఫలితాలను గోడ పత్రికల ద్వారా ప్రదర్శించారు. వివిధ స్టాల్స్ ఏర్పా టు చేశారు. కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమ లత, ఎన్ఎస్ఐ కార్య నిర్వాహక కార్య దర్శి డా.ఆవుల లక్ష్మయ్య, డా.అనురకుర్కడ్, డా.దయాకర్‌రావు డా.మహేశ్వర్ వివిధ రాష్ట్రలనుండి1300 ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకే ఎరుకల సమాజం సంపూర్ణ మద్దతు

● తెలంగాణప్రదేశ్ ఎరుకల సంఘ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎరుకల సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు తెలుపు తుందని, ఈ అసెంబ్లీ ఎన్ని కల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ అభ్యర్థుల గెలు పు కోసం గట్టిగా కృషి చేస్తామని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్ (79/1956-57) అధ్యక్షులు కెంబసారం కృష్ణ, ప్రధాన కార్యదర్శి కూరాకుల కృష్ణలు ప్రకటించారు.శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ షెడ్యూల్డ్ తెగలలో అత్యంత వెనుకబడి ఉన్న ఎరుకల సామాజిక వర్గానికి సామజిక న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎ.రేవంత్ రెడ్డి, మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిల్లా శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్న ఎరుకల కులస్తులకు న్యాయం చేయాలని, అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని, పేరుకు మాత్రం ఎస్టీలుగా ఉన్న మాకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత పది సంవత్సరాల నుండి సామజిక న్యాయం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ విజయం కోసం రాష్ట్రంలోని ఎరుకల ప్రజలందరూ కృషి చేయాలని పిలుపుని చ్చా రు.ఎరుకల సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబి తాలో అనాడు కలిపింది, ఉద్యోగాలు కల్పిం చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశా రు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఇప్ప టికే అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలం గాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్ ప్రచారం ప్రారం భించిందని, అన్ని నియోజక వర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ఎరుకల సమాజం అహర్నిశలు పని చేస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ్ సలహాదారుడు దేవసారి జైపాల్, ఉపాధ్యక్షులు కూతాడి రవి, నేతలు కావడి రవికుమార్ పాల్గొన్నారు.

ఆ కార్పొరేటర్‌తో కాంగ్రెస్ కు ఒరిగేదేమి లేదు

రహమత్ నగర్ స్థానికులు



నవతెలంగాణ- హైదరాబాద్

రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరటం వలన ఆ పార్టీకి నష్టమే తప్ప, ఒరిగేది ఏమి లేదని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ రహ మత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరటం వలన అతన్ని నమ్ముకుని మోసపోయిన స్థాని కులు విజయ్‌కిరణ్, తరుణ్, రఘు, అం బటి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. గత 3సంవ త్స రాలుగా సి.ఎన్‌రెడ్డి వెంట ఉంటూ నమ్మకంగా వున్న



తమకు, మా కాలనీ అభివృద్ధికి ఎలాంటి మేలు చేయలేదని, తమ కుటుంబానికి వివిధ పథకాలు ఇస్తానని చెప్పి కాలయాపన చేశా డని, చివరకు తమ స్థానిక ఎమ్మెల్యేని కలిసి సమ స్యల పరిష్కరించుకున్నామని తెలిపారు. కాలనీ ప్రజలకు ఏమైనా స మస్యలు ఉంటే తామే దగ్గర ఉండి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో మా ట్లాడి ఆయన దృష్టికి తీసు కొని వెళ్లి ప్రతీ పని చేశామ ని, అలాంటి తమకు, రహ మత్ నగర్ డివిజన్ ప్రజల కు ఎటువంటి పనులు చేయలేదని మం డిపడ్డారు. అలాంటి నిర్లక్ష్యపు నాయకుడు, సొంత పార్టీ వారికే ఎలాంటి పనులు చేయని సీఎన్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉండటం వలన కాంగ్రెస్‌కి నష్టమే తప్ప, జరిగే లాభం ఏమీ లేదని వారు తెలిపారు. అధికారంలో లేని కాంగ్రెస్‌లో చేరి ఎం చేస్తా డని స్థానికులు విజయ్ కిరణ్, తరుణ్, రఘు, అంబటికృష్ణ మీడియాతో తమ ఆవేదన వెలి బుచ్చారు. సీఎన్.రెడ్డి తన వ్యాపారాలతో పాటు ఆస్తులు పెంచుకున్నాడని, అంతే తప్ప ఓటర్లకు న్యాయం చేయలేదని అన్నారు. రహమత్ నగర్ ఇంటి యజమానుల అసో సియేషన్ అధ్యక్షుడిగా తనకు తాను ప్రకటి ంచుకున్నాడని, ఇంటి యజమానులు ఎవరు అతనిని ఎన్నుకోలేదని అంబటికృష్ణ మీడి యాకు తెలిపారు. సీఎన్‌రెడ్డి లాంటి నాయ కులు ఏ పార్టీలో ఉన్నా నష్టమే తప్ప లాభం ఉండదని డివిజన్ పరిధి రహమత్ నగర్‌లో చర్చించుకుంటున్నట్లు తెలిపారు.

పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నుంచి విజయ్ కన్నా బహిష్కరణ

పీడీఎస్‌యూవిద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరుశురాం

నవతెలంగాణ-ముషీరాబాద్

పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నుంచి విజయ్ కన్నాను బహిష్కరిస్తున్నట్లు పీడీఎస్‌యూ విద్యార్థి సం ఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరుశురాం శనివారం ప్రత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇడంపాక విజయ్ కన్నా గత కొన్ని సంవత్సరాలుగా పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కొనసాగుతున్నాడని, ఇటీవల తను ఈఆర్ఎస్ లో చేరిన ఫోటోలు సోషల్ మీడియాలో బయటకు రావడం జరిగింది తను బాధ్య యుతమైన పదవిలో ఉండి వ్యక్తిగత స్వార్థం, రాజకీయ, ఆర్థిక అవసరాల కోసం పీడీఎస్‌యూ ఆశయాలు సిద్ధాంతాలు మరిచి బూర్జువా రాజకీయ పార్టీలో చేరటం సరైంది కాదు. అందువల్ల విజయ్ కన్నాని శాశ్వతంగా బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ చేరిక పట్ల విద్యార్థులు, ఉద్యమ కారులు, ప్రగతిశీల వాదులు, విద్యా వేత్తలు అప్రమత్తంగా ఉం డాలని కోరుతున్నాం అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల శ్రీకాంత్ మహేందర్ శ్యాంసుందర్ శ్రీనివాస్‌గౌడ్ లు కాం గ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ సమక్షంలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

బీసీలంతా ఏకమై బీసీ అభ్యర్థులు గెలుపునకు కృషి చేయాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ - ముషీరాబాద్

బీసీలంతా ఏకమై పార్టీలకతీతంగా గెలిచే బీసీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మహేశ్వరం బీసీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు మద్దతుగా రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎర్ర సత్య నారాయణ హాజరై మాట్లాడుతూ. మహేశ్వరం చరిత్రలో మొదటిసారి బీసీ అభ్యర్థి గెలిచే అవకాశం వచ్చినందుకు దీనిని జారవిడుచ కోకుండా బీసీలు బహుజనులు ఏకమై ఉద్యమ స్ఫూర్తితో పని చేసే అభ్యర్థిని గెలిపించాలని



ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమం బలోపేతం అవుతున్న ఈ తరుణ ంలో కులాల మరింత సమన్వయంతో తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. గత 75 సంవత్సరాలుగా అగ్రకులాలు పార్టీలకతీతంగా ఇదే పందాలను అవలంబించి తమ అధి కారాన్ని అగ్రకులాలు సుస్థిరం చేసుకుని అంశాన్ని ఉదాహరణగా ఆయన వివరించారు. ప్రజలంతా ఏకమై సాధించిన తెలంగాణను 95శాతం బీసీలు పోరాడి తెచ్చుకున్న తెలం గాణను తన ఒక్కడి సొత్తయినట్లు అనుభవిస్తూ లక్షలాది కోట్ల రాష్ట్ర సంపాదన దోచుకున్న అంశం దేశ విదేశాలకు మారుమోగుతున్న ఈ సమయంలో ఒక వైపు తెలంగాణ ఉద్య మకారులు మరోవైపు పది సంవత్సరాల నుండి ఉద్యోగాలు లేక యువతరం నాశనం అవుతున్న స్థితిలో నిరుద్యోగులంతా ఏకమై ప్రభుత్వాన్ని అంతం చేయడానికి ఇదే విధంగా ఉద్యోగులు ఉపాధ్యాయులు ఏకమై ఉద్యమస్ఫూర్తితో పని చేస్తున్న ఈ సందర్భంలో బీసీల శక్తిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంగిడి సత్తయ్య అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి సుధా కర్ ముదిరాజ్, విద్యార్థి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | నవంబర్ 26 2023 | www.navatelangana.com

ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతున్న బీఆర్ఎస్

బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు హాస్లం



నవ తెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతుంది అని సీనియర్ నాయకులు హాస్లం తెలిపారు. నియోజక వర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లోని పలు బస్తీలో ఓటు హక్కును ఏ విధంగా ఉపయోగించుకోవలో ప్రజలకు డమ్మీ ఈవీఎంలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎన్నికల ఇన్ ఛార్జులు చంద్రశఖర్‌గౌడ్, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రామ్‌రెడ్డి, అహ్మద్, శ్రీకాంత్, నందు తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కు మద్దతు ప్రకటించిన వీరభద్ర సంఘం ప్రతినిధులు



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ వీరభద్ర కులసంఘ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పార్శిగుట్ట వీర భద్ర సంఘ అధ్యక్షుడు మల్లూరి రాము లు తది తర నేతలు సభ్యులు పద్మారావు గౌడ్‌తో సమావేశమ య్యారు. తమ సంఘం మద్దతును ప్రకటించారు. ఈ సంద ర్భంగా వారికీ పద్మారావు గౌడ్ కృత్ణతలు తెలిపారు.

మేరు కులస్తుల మద్దతు

శ్రీనివాస్ నగర్, పార్సిగుట్ట మేరు సంఘం అధ్యక్షుడు రామగిరి కొండయ్య నేతృత్వంలో ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను కలిసి తమ మద్దతు లేఖను అందించారు. సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఈ మేరకు చేసిన తీర్మానం ప్రతిని అందించారు. సంఘం నేతలు నందగిరి నరేశ్, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఓయూ

ముదిరాజ్ సంఘం నేతలు సంజీవ పురంలో శనివారం ముదిరాజ్ సంఘం నేతలు బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మా రావు గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్పొరేటర్ కంది శైలజ, నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన వారు తమ పార్టీకి మద్దతు తెలిపేందుకు సిద్దపడుతున్నారని పేర్కొన్నారు.

ముమ్మరంగా సంతోష్ ప్రచారం

- అన్ని వర్గాల నుండి స్పందన



నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ఆదం సంతోష్ కుమార్ శనివారం సీతాఫల్ మండి డివిజన్లో ఎన్నికల్లో పాదయాత్ర నిర్వహించారు.ఈ పాద యాత్ర చిలకలగూడ గాంధీ విగ్రహం నుండి మొదలై భవాని నగర్, అన్న నగర్, కింది బస్తి, మహిళా గడ్డ, సీతాఫల్మండి మీదుగా నిర్వహి ంచారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ చేపట్టే సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ తనను అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరుకున్నారు.తన ప్రచారం కు అన్ని వర్గాల నుండి విశేషంగా స్పందన వస్తుం దన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిషేక్, కరీముద్దీన్,రవిశంకర్, ధర్మేందర్,వాయిదుద్దీన్, పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

- యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ భారత్ పార్టీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

అభివృద్ధి వైపు ప్రజలు ఆలోచిం చాలని ఎన్నో త్యాగాల బలిదానాలపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచిన బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ పరిపాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరాయని యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ భారత్ పార్టీ తెలిపింది. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఏర్పా టు చేసిన సమావేశంలో ఆ పార్టీ నాయకులు తుపాకుల వెంకటేష్ మధుసూదన్ రావు మాట్లా డుతూ దేశంతో పాటు అంతర్జాతీ యంగ రాష్ట్రం వైపు దృష్టిని మరణించిన గొప్ప పాలకుడు అలా గే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉంచడంతోపాటు ప్రపంచ పారిశ్రామిక సంస్థలన్నీ హైద రాబాద్ నగరం వైపు చూసేటట్టు చేశారని కొనియాడారు. గడిచిన పది సంవత్సరాలలో నిష్పక్షపాతమైన పరిపాలనతో పాటు అభివృద్ధి బాటలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగరగామిగా ఉంచారని అన్నారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు తిరిగి కొనసాగడానికి తమ పార్టీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు.

ప్రమాదంలో పడిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల జీవితం

అడ్మిషన్లలో 2 వేల మంది విద్యార్థుల జీవితం ఆగమాగం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కాళోజీ నారాయణరావు హెల్త్ విశ్వవిద్యాలయం (కేఎన్ఆర్) సుమారు 2 వేల మంది బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని బాధిత విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లకు ఈ నెల 30వ తేదీ చివరి తేదీ కావడంతో 2వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదకరంలో ఉంద న్నారు. కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరి ఒకే రకమైన అడ్మిషన్ నిబంధనలు వర్తింప చేయాలని విద్యార్థులు కేఎన్ఆర్ విశ్వవిద్యాలయ అధికారులను కోరారు. యూనివర్సిటీ ఈ నెల 22న టీఎస్ ఎంసెట్ కాలిపై విద్యార్థులు సున్నా శాతం సడలింపుతో కన్వీనర్ కేటగిరికి మాత్రమే అర్హులని, మేనేజ్‌మెంట్ కేటగిరి సీట్లకు అర్హులు కాదని పేర్కొంటూ సర్క్యులర్ జారీ చేసిందని వారు తెలిపారు. మేనేజ్‌మెంట్ కేటగిరి విద్యార్థులు తప్పనిసరిగా సున్నా శాతం సడలింపుతో నీట్ అర్హత మాత్రమే కలిగి ఉండాలని జారీ చేసి ఈ నెల 30వ తేదీన అడ్మిషన్ల ప్రక్రియను చివరి రోజుగా తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం కన్వినర్, మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి ఒకేవిధమైన అడ్మిషన్ నిబంధనలను వర్తింప జేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు తగిన న్యాయం చేస్తూ వారి విద్యా సంవత్సరాన్ని కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు బీఎస్సీ నర్సింగ్ కోర్సు ప్రవేశం కొరకు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలు, 10 సంవత్సరాల నుండి అనుసరిస్తున్న కన్వినర్ కేటగిరి, మేనేజ్మెంట్ కేటగిరి రెండింటికి యూనిఫామ్స్ రూల్స్ ప్రకారంగా టీఎస్ ఎంసెట్/నీట్ జీరో పర్సెంట్ వర్తింపజేసి, కేఎన్ఆర్ విశ్వవిద్యాలయం అధికారులను అడ్మీషన్ నియమాలను సవరించి వెంటనే న్యాయం చేయాలని నర్సింగ్ విద్యార్థులు వైద్యశాఖను కోరారు.

కాంగ్రెస్ పార్టీకి మా సంపూర్ణ మద్దతు

సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటి స్తున్నట్లు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం తెలిపారు.పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం నారాయణగూడలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ పార్టీ పూర్తి మద్దతునిస్తూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తామని తెలి పారు.ప్రజా వ్యతిరేక కార్పోరేట్ సంస్కరణలు తీసుకొచ్చిన దోపిడీ వర్గ పార్టీలైన మనువాద బీజేపీ నియంతృత్వ బీఆర్ఎస్, ఎంఐఎంలను చిత్తుగా ఓడించాలని సూచి ంచారు.ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు డబ్బులు, మద్యం పంచకుండా ఎన్నికల్లో గెలవగలవా అని సవాల్ విసిరారు. ప్రజాస్వామ్యం పేరు చెప్పుకునే అర్హత బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు లేదన్నారు. డబ్బు, మద్యం పంపిణీ, నేర రాజకీయాలు అమలు చేయమని ప్రతిజ్ఞ చేయాలని సవాల్ చేశారు.ఈ ప్రతిజ్ఞకు ముందుకు రాకపోతే ఎన్నికల్లో డబ్బులు, మద్యం పంచే అభ్యర్థులను శాశ్వతంగా ఎన్నికలకు అనర్హులుగా ప్రకటించాలని ఎన్నికల కమిషన్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.పాండునాయక్, ఆర్.ఝాన్సీ, సంధ్యారాణి, బి.భానుప్రసాద్, మీనా, గోవిందనాయక్ పాల్గొన్నారు.

అవగాహన లేమితో అనర్థా లెన్నో

- బీఐఎస్ హైదరాబాద్ చాప్టర్ కన్సల్టెంట్ కే.జయశ్రీ



నవతెలంగాణ- సిటీ బ్యూరో

అవగాహన లేమితో అనర్థాలు ఎన్నో జరుగుతున్నాయని విద్యార్థులు పరిశోధనాత్మక విద్య వైపు మొగ్గు చూపడానికి తప్పకుండా ప్రత్యేక అభ్యాసాలు (ప్రాక్టీస్) పాఠ్యాంశాలను పాఠశాల యజ మాన్యాలు కొనసాగించాలని బ్యూరో ఇండియన్ స్టాండర్డ్స్ హైదరాబాద్ చాప్టర్ కన్సల్టెంట్ కే.జయశ్రీ, రిసోర్స్ పర్సన్ రిటైర్డ్ జి.ప్రభా కర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తాన్ షాహీ చార్మినార్ మండలం విద్యార్థులకు అవ గాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడారు. అవగాహన లేని తో అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్న ప్ర స్తుత కాలంలో ఆలోచించి నిర్ణయాలు అలాగే విద్యాభ్యాసంలో నిత్య సాధన కొరవడం వలన విద్యార్థులు వారు చేస్తున్నది తప్పు ఒప్పో తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఏకాగ్రత విద్యపై ప్రత్యేక శ్రద్ధ అలవర్చుకోవాలంటే తప్పకుండా విద్యార్థులకు నిత్య సాధన చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతీయ ప్రమాణముల భ్యూరో జాతీయ ప్రమాణముల సంస్థ విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించడం అందరితో బాధ్యత ముఖ్యంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని ఈవిష యాలను విద్యార్థులకు తెలియజేయాలని వారు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీవి నర్సరాజ్ మాట్లా డుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తాన్ షాహీలో 8వ 9వ తరగతి చదువుతున్నా 50 మంది విద్యార్థినీ - విద్యార్థులకు బీఐఎస్‌పై స్టాండర్డ్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. (బీఐఎస్ కేర్ యాప్‌పై) ప్రాధాన్యత విద్యార్థు లకు వివరిం చారు. డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ సీ ధర్మేందర్‌రావ్ బీఐఎస్‌కి మెంటర్గా విద్యార్థులకు సంస్థ అంటే నమ్మకానికి నాణ్యతకు నిదర్శనమనీ విద్యార్థులకు తెలియజేస్తూ వారి సందేహాలకు సమాధానం ఇచ్చారు.